NEWS PAPER RECORDS
సంపుటి 10 సంచిక 275

Regd. No. M. 1118

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 8-1-1963 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు



301333

చౌ ఎన్‌లై సందేశంతో ఢిల్లీకి పెకింగ్‌లోని భారత

ప్రతినిధి ప్రయాణం

సరిహద్దు వివాదంపై శ్రీ బెనర్జీ తెస్తున్నది కేవలం మూజువాణీ వర్తమానమేనని అభిజ్ఞుల వివరణ

పెకింగ్, జనవరి 7 :

పెకింగ్‌లో భారత రాయబారి కార్యాలయ వ్యవహర్త డాక్టరు పి. కె. బెనర్జీ ఈరోజు ఢిల్లీకి బయలుదేరారు.

ఆయన ఢిల్లీలో మంతనాలకోసం బయలుదేరివస్తున్నట్లు రాయబారి కార్యాలయంవారు ప్రకటించారు.

కాని ఆయన చైనాప్రధాని శ్రీ చౌ ఎన్ లై వద్దనుంచి ఒక ప్రత్యేకసందేశాన్ని తెస్తున్నారని అయితే అది వ్రాతమూలకంగాలేదని, నోటిమాట ద్వారానే చేరవేయడం జరుగుతున్నదని ఇచ్చటి అభిజ్ఞ వర్గాలవారు పేర్కొంటున్నారు.

ఈ సందేశం భారత్-చైనా సరిహద్దు వివాదానికి సంబంధించిందని కూడా ఈ వర్గాలవారు పేర్కొంటున్నారు.

నికొలాయ్ పెదొరెంకో సమితిలో రష్యా నూత్న ప్రతినిధి

న్యూయార్కు, జనవరి 6 : శ్రీ జోరిన్ స్థానే సమితిలో రష్యా ప్రధాన ప్రతినిధిగా శ్రీ నికొలాయ్ పెదొరెంకో నియమితులైనారు. ఆయన మొన్ననే ఇక్కడికి చేరుకున్నారు.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ జనవరి 3-న ఆంధ్ర విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవ భవనానికి (ఉత్సవ రంగం) శంకుస్థాపన జరిపారు.

విద్యుత్ కొరత నివారణకు నూతనమార్గాల అన్వేషణ

ఇంజినీర్లకు మంత్రి ఎ. సి. సుబ్బారెడ్డి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7 : విద్యుత్ కొరతను అధిగమించే నిమిత్తము నగరములోని ఇంజినీర్లు ఏదైనా మార్గము చూడాలని లేదా 10 మెగావాట్ల విద్యుచ్ఛక్తి అధికముగా వుత్పత్తి చేయాలని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పారు.

నిన్న సాయంత్రము భారత ఇంజినీర్ల సంస్థలో ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి ఇంజినీర్ల సంఘం ఎనిమిదవ సమావేశమును మంత్రి ప్రారంభించారు.

విశాల హైదరాబాద్ ఉపయోగము నిమిత్తము త్వరలోనే రెండుగాస్ టర్బైన్‌లు రావచ్చునని శ్రీ సుబ్బారెడ్డి ఆశించారు.

అయితే కేంద్రము ఏదో కారణము చెప్పి విద్యుచ్ఛక్తి పథకాలకు విదేశీ ద్రవ్యము సమకూర్చకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు : "అనవరమైన ప్రోత్సాహము ఇస్తే ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తినే గాక దేశానికి అవసరమైన ఆహారమునుకూడా వుత్పత్తి చేయగలదు. అంతువలన ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రము, ప్రణాళికా సంఘం ప్రత్యేకత చూపించడము అవసరము. ధాన్యము అధికముగా వుత్పత్తి అవుటకుగాను ఎక్కువ భూమిని సాగులోకి తెచ్చేందుకు ఈ ప్రాంతానికి నీటి అవసరము ఎంతైనావుంది : కాపుసీదల్లా విద్యుత్, తదితర ప్రాజక్టులు అటంకాలు వుండకూడదు. ఆయుధ కర్మాగారాల స్థాపనకు హైదరాబాద్ అనువైన స్థలం. శత్రుదాడి ప్రమాదములేని ఈ ప్రాంతములో ఫాక్టరీలు ఏర్పాటుచేసే విషయాన్ని కేంద్రప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించాలి.

గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలకు వందకోట్లు కావాలి. తృతీయ ప్రణాళికా కాలంలో 9 కోట్లు మాత్రము ఖర్చుచేయగలుగుతున్నాము. కనీసము ఒక్కొక్క ప్రణాళిక క్రింద రు 25 కోట్లు ఖర్చుచేస్తే పథకం పూర్తి అవుటకు అనేక ప్రణాళికలు అవుతాయి. డబ్బు లేదనే సంగతి తెలుసు. అందువల్లనే ఢిల్లీ వెళ్ళి గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలకు ఎక్కువ కేటాయించవలసిందిగా కోరదలచాను. గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలవలన లఘు పరిశ్రమలుకూడా పెంపొందుతాయి."

సీలేరుప్రాజక్టు విషయములో వప్పందానికి వచ్చినందుకు శ్రీ సుబ్బారెడ్డి ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ముఖ్యమంత్రులను అభినందించారు. కృష్ణా, గోదావరి నదీజలాల సమస్యనుకూడా అదేవిధముగా చర్చలద్వారా తేల్చుకోవాలని ఆశించారు.

"అత్యవసరపరిస్థితి తొలిగేవరకు ఆగుదాం. అవసరమైతే ఆ తరువాత ఈ మహానదీజలాలు గూర్చి తగాదా పడవచ్చును. 1951 వప్పందము ననుసరించి ఆంధ్రప్రదేశ్‌కు నీటిలో పూర్తిహక్కు రావసివుంది. చిన్న చిన్న సర్దుబాట్లు అవసరమైతే చేసుకోచ్చు" అని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పారు.

రెండు, మూడు నెలల్లో ఇంజినీర్ల ఇబ్బందులకు తొలగించి కోర్కెలకు సాధ్యమైనంత వరకు తీరుస్తామని మంత్రి చెప్పారు.

ప్రారంభములో సంఘం అధ్యక్షుడు శ్రీ ని. పార్వతీశం స్వాగతము చెప్పాడు. చివరికి శ్రీ కె. నిత్యానాథపిళ్లై వందనసమర్పణ చేశారు.

తెలుగు భాషాసమితి సంతాప తీర్మానం

సుప్రసిద్ధ చారిత్రక పరిశోధకులు, తెలుగు విజ్ఞాన సర్వస్వకువ తెలుగు సంస్కృతి సంపుటమునకు సంపాదకులు – ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో శాసన పరిశోధనశాఖలో రీడరు అయిన శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు నేటితెల్లవారుజామున నాలుగు గంటలకు విశాఖపట్టణములో స్వర్గస్థులైనట్లు తెలిసి, తెలుగు భాషాసమితి మద్రాసు కార్యాలయ కార్యకర్తలు, శ్రీ నిడుదవోలు వేంకటరావుగారి అధ్యక్షతక్రింద సమావేశమై ఈ క్రింది సంతాప తీర్మానముగావించిరి.

"సౌజన్యమూర్తి, చారిత్రక విజ్ఞాన నిధి-అయిన శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారి మరణమునకు సంతాపము తెలియబఱచుచు, శ్రీ వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని పరమేశ్వరుని కోరుచు వారి కుటుంబమునకు సానుభూతి తెలియబఱచుచు తీర్మానించడమైనది.

తెలుగు భాషాసమితి కార్యదర్శి సద్మభూషణ శ్రీ మోటూరి సత్యనారాయణగారు, శ్రీ వారి గౌరవార్థముగ తెలుగుభాషా సమితికార్యాలయము ఈ దినము మూసివేయబడినట్లు తెలుపుచున్నారు.

శ్రీమల్లంపల్లి సోమశేఖర శర్మగారి శివైక్యం

72 వ యేట విశాఖపట్నం ఆస్పత్రిలో కన్నుమూత

విశాఖపట్టణం, జనవరి 7 :

ప్రఖ్యాత చరిత్ర పరిశోధకులు, రచయిత శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు నేటి తెల్లవారుఝామున నాలుగుగంటలకు విశాఖపట్టణం ఆస్పత్రిలో శివైక్యంచెందారు.

శ్రీ శర్మగారు ఒకేవల కొంతకాలంగా లివర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ వ్యాధి 4, 5 రోజులుగా అధికమైంది. నాలుగైదు రోజులుగా మైకంలో వున్నారు. జబ్బు ముదరగానే ఆస్పత్రిలో చేర్చారు గాని, లాభంలేక పోయింది. తమ 72 వ యేటవారు శివపాయిజ్యం పొందారు.

శ్రీ శర్మగారు 1891 లో మినుమించిలి పాడు అగ్రహారంలో జన్మించారు. చిన్నప్పటి నుంచి చరిత్ర పరిశోధనలో ఆసక్తిని పెంచుకొని, తొలుత శ్రీ॥ శ్రీ॥ చిలుకూరి వీరభద్రరావుగారికి (1911) ఆంధ్రుల చరిత్ర రచనలో సహాయకులుగా చరిత్ర రచనారంగంలో ప్రవేశించారు. 1914 నుంచి 18 వరకు దేశమాతృత్రికసంపాదకులుగావున్నారు. 1918 లో ఆంధ్రాభ్యుదయగ్రంథమాలను స్థాపించారు. శ్రీ॥ శ్రీ॥ కొమర్రాజు లక్ష్మణరావుగారి క్రిందగూడా వీరు చరిత్రపరిశోధనలో పనిచేశారు. 1924–40 మధ్య 'ఆంధ్ర విజ్ఞాన సర్వస్వం" తయారు చెయ్యడంలో ఆంధ్రపత్రికా కార్యాలయంలో పనిచేశారు. 1940–46 లమధ్యఆంధ్ర విశ్వవిద్యాలయంలో చారిత్రక పరిశోధక పండిత పదవిని నిర్వహించారు. ఆ రోజుల్లోనే వారు "రెడ్డిరాజుల చరిత్ర" అన్న బృహద్గ్రంథాన్ని ఇంగ్లీషులో రచించారు. ఆ తర్వాత శ్రీ శర్మగారు తెలుగుభాషా సమితి విజ్ఞాన సర్వస్వమునకు ప్రధానసంపాదకులుగా వుండి, చరిత్ర, సాంఘిక జీవనమొదలైన విషయాలనుగురించి సంపుటాలను తెలుపరించారు. ఇటీవల శ్రీ శర్మగారు ఆంధ్రవిశ్వవిద్యాలయం చరిత్ర విభాగంలో చేరారు. ఆ ఉద్యోగంలో వుండగా మృత్యువు వారిని స్రుంగివేసింది.

శ్రీ శర్మగారు బహుముఖధీకర్తలు : ఆంధ్ర వీరులు, అమరావతీస్తూపము, చారిత్రక వ్యాసములు, ఆంధ్రదేశచరిత్ర సంగ్రహము, రోహిణీ చంద్రగుప్తము (నవల) మొదలైన గ్రంథాలను తెలుగులో రచించారు. ఇంగ్లీషులో ఫర్గ్యూసన్ ఛాప్టర్ ఆఫ్ ఆంధ్రాకంట్రీ, ది హిస్టరీ ఆఫ్ ది రెడ్డి కింగ్‌డమ్సు–మొదలైన చారిత్రక గ్రంథాలు రచించారు.

వారు సరిస్కరించి ప్రకటించిన శాసనములు చాలావున్నాయి. శాసన పరిష్కారములో, పురాలిపి సూచనలో వారికి మాలే పాటి. చదువు కొన్నది పెద్ద తరగతులు కాకపోయినా, స్వయంశిక్షణచేత శ్రీ శర్మగారు తమ పేరుకు సార్థకత తెలుగుచరిత్రకు, భాషకు, దేశానికి అమేయమైన సేవచేశారు. వారిని బట్టే "డిగ్రీలరేని పాండిత్యము, నన్నెకు రానివాడు కాలము" అన్న నుడి ఉద్భవించింది.

శ్రీ శర్మగారు కృతికర్త లేగాక, కృతిభర్తలు, కూడాను. శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు శ్రీ శర్మగారికి తమ 'ఆంధ్రప్రశస్తి'ని అంకితం ఇచ్చారు.

సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు

సింకియాంగ్‌మీద భారత విమానం నవచైనావార్తాసంస్థ తప్పుడు ప్రకటన: ఢిల్లీ ఖండన

న్యూఢిల్లీ, జనవరి 5 : భారత సైనిక విమానం ఒకటి జనవరి 3 న చైనా సింకియాంగ్‌మీదకు చొచ్చుకొనివచ్చిందన్న నవచైనావార్తాసంస్థ ప్రకటన 'కేవలం అసత్యమని' విదేశాంగ వ్యవహారాలశాఖప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

నవచైనా వార్తాసంస్థ ఆరోపించిన యీ అతిక్రమణను గురించి చైనాప్రభుత్వంనుంచి ఇంతవరకు ఏవిధమైన వివరణగాని అందలేదని అయిన చెప్పారు.

నవచైనావార్తాసంస్థ ఆరోపణ

హాంకాంగ్, జనవరి 5 : చైనారెచ్చగొట్టి చారచర్యలు జరిపేనిమిత్తం, భారత సైనిక విమానం ఒకటి జనవరి 3 న చైనా సింకియాంగ్‌మీదికి వచ్చిందని, నవచైనా వార్తాసంస్థ నిన్న ఆరోపించింది.

అనిమానం చైనా భూభాగంలోకి 360 కిలోమీటర్లు చొచ్చుకొనివచ్చినట్లు, అధికారుల ఆదేశానుసారం చైనా సైనికులు దానిమీద కాల్పులు జరపనట్లుగూడా యీ సంస్థ పేర్కొన్నది.

పూర్వకాలంలోవలె స్త్రీలకు సంఘంలో తిరిగిసమానస్థానం

రాష్ట్రపతి ఉద్బోధ : సేలంలో శ్రీ శారదా కళాశాలా భవనాలకు శంకుస్థాపన

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి) సేలం, జనవరి 6 :

మన సాంప్రదాయానికి విరుద్ధంగా మన దేశంలో కొన్ని శతాబ్దాలుగా స్త్రీలు నిర్లక్ష్యంగా చూడబడినారు. మహిళలను అన్నివిధాలా–ఆర్థికంగా, వైజ్ఞానికంగా, రాజకీయంగా, ఆధ్యాత్మికంగా సమానంగా చూడటం ముఖ్యం అని భారత రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడిక్కడ శ్రీ శారదా కళాశాలభవనాలకు శంకుస్థాపనచేస్తూ చెప్పారు.

విద్యయొక్క పరమావధి ఉన్నత జీవిత పథంలోకి, కాలమాన పరిధుల నధిగమించి వెళ్ళే చొరవను, మార్గాన్ని చూపడమేనని రాష్ట్రపతి నుడివారు.

ఆయన యింకా యిలా అన్నారు: ఇక్కడికి రావడం స్త్రీల కళాశాల భవనాలకు శంకుస్థాపన చేయడం నాకు సంతోషంగా వుంది. ఈ కళాశాల యీ జిల్లా బాలికలకు ఉపయోగపడుతుందని నా విశ్వాసము.

ప్రపంచమంతటా గుర్తించినటువంటి విద్యాలక్ష్యాలు రెండు. ఒకటి ప్రజలకు, తాము జీవిస్తున్న ప్రపంచాన్ని గురించిన పరిజ్ఞానాన్ని యివ్వడం. ఇది విజ్ఞాన శాస్త్రము, భౌగోళిక శాస్త్రము చరిత్రలు బోధించడము వల్ల కలుగుతుంది. రెండవది–జీవనోపాధి కుపకరించే విధంగా సాంకేతిక విద్యనుకూడా బోధించడము. అయితే కౌశలం నేర్చుకొని, ప్రపంచానికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవడముమాత్రమే విద్యకాదు. ఉన్నత జీవిత పథానికి చొరవ చేసుకోవడంకూడా విద్య ముఖ్యోద్దేశము.

పురుషులు స్త్రీలను సమానంగా చూడక అణచివేసినందుకు మన నాగరికత కొంతవరకు క్షీణించింది. పూర్వము స్త్రీలకు ఉన్నతనము చేసేవారు. స్త్రీలు వేదాలు చదివేవారు. గాయత్రీ మంత్రము పఠించేవారు తరువాత క్రమంగా స్త్రీలు నిర్లక్ష్యం చేయబడినారు. అయితే మహాత్మాగాంధి నాయకత్వం వహించి తీసుకవచ్చిన విప్లవం ఫలితంగా, స్వాతంత్ర్యానంతరం భారత మహిళలు, తిరిగి పూర్వము తమకున్న ప్రాధాన్యతను పొందుతున్నారు.

నేడు వైకుంఠ ఏకాదశి. శ్రీ కృష్ణ భగవానుడు అర్జునునికి గీత బోధించిన సుదినము. "దౌర్బల్యమువదలు. అస్త్రాలుబూని యుద్ధం చేయి. యుద్ధము చేసేటప్పుడు నన్ను స్మరించు. యుద్ధరంగంనుండి పరుగెత్తి పోవడం మీ విధికాదు" అని శ్రీ కృష్ణుడు బోధించాడు. భగవధ్యాన తత్పరత, ఆచరణాత్మకమైన సామర్థ్యము ఎక్కడ వుంటవో, విజయశ్రీలు అక్కడ వుంటవి. భగవంతుని నిత్యము తలుస్తుండే వీ యోగక్షేమాలు ఆయనే చూస్తాడు. భగవంతుడు మనలోనే ఉన్నాడు. మతసిద్ధాంతాలను గురించి వివాదపడరాదు. దైవ సంబంధమైన విధులను సదా నిర్వర్తించాలి. "శరీరం అనిత్యం. వైభవాలు శాశ్వతంకాదు. మృత్యువు నీ ప్రక్కనే వుంది. గనుక సర్వదా పనిచేయి" అనిభర్తృహరి చెప్పాడు. గనుక ప్రజలు యీ సుదినం రోజున కొద్ది నిముషాలపాటైనా భగవధ్యానము చేయడము మంచిది."

"శ్రీ శారదాదేవి పేరు యీ కాలేజికి పెట్టడము సముచితము. శ్రీ శారదాదేవి విధి నిర్వహణ తత్పరతకు, భగవద్భక్తికి చిహ్నము. ఈ కళాశాల విద్యార్థినులకు పై రెండు విషయాలు బోధించబడుతవని, ఆచరణ సామర్థ్యంకల బాలికలు యీ కళాశాలనుండి బయటికి వస్తారని ఆశిస్తాను."

ఈ కళాశాలను స్థాపించడంలో కేంద్ర రైల్వే ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి, శ్రీమతి సీతాలక్ష్మి రామస్వామిగారి కృషి ని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రశంసించారు.

ఇంజనీరింగ్ కళాశాల

"ఈ సంవత్సరమో, లేక వచ్చే ఏడో సేలంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయబడుతుంది. అందుకు చర్యలు తీసుకొనబడుతున్నది. (వాలా ఫ్యాక్టరీలు వెంకొన్నవి, నెంకొంటున్నవి. అవాంతర స్థితిగూలంగా యిబ్బందిపడుతున్న విద్యా ప్రణాళికల విషయంలో ఖర్చుకు తగ్గించబోవడము లేదు. దేశాభివృద్ధి శ్రీ విద్యాభివృద్ధి పై ఆధారపడివున్నది. కనుక అందుకు స్త్రీలపరిస్థితిని పెంపొందించ ప్రయత్నిస్తున్నాము" అని మద్రాసు ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో చెప్పారు. అంతకు ముందు శ్రీమతి సీతాలక్ష్మి, రాష్ట్రపతికి పూలదండవేశారు. వేదికపై గవర్నర్ శ్రీ బిష్ణూరామ్ మేధి, మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ భక్తవత్సలం తదితర అధికార్లు ఆసీనులైనారు.

కళాశాల నిర్వహణ సంఘాధ్యక్షుడు స్వామి చిన్మయానందం రాష్ట్రపతి స్వాగతం చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి చెల్లమ్ కళాశాల నివేదికను; ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుస్సేన్, ప్రధాని నెహ్రూ, అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య వ్రాసిన సందేశాలను చదివారు. కళాశాలకు నామ, మొత్తం రాదాయరు 7 లక్షలు విరాళాలు వచ్చాయి. దాతలపేర్లను శ్రీమతి సీతాలక్ష్మి చదివారు.

రాష్ట్రపతి ఉపన్యాసాన్ని మంచి శ్రీ భక్తవత్సలం తమిళంలోకి అనువదించారు.

రు 30 లక్షలతో నిర్మిస్తున్న శ్రీ శారదా కాలేజికి 1961 జూన్ 25 న కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి ప్రారంభోత్సవం చేశారు.

రక్తదానం చేయండి రక్షించండి నిండు జీవాలను

వలాంగ్ పరిసరాల్లో చైనీయులఘాతుకాలు

తేజ్‌పూర్, జనవరి 6 :

వలాంగ్‌లో పారపరిపాలన పునర్వ్యవస్థీకరింపబడిన సంగతి తెలుసుకొని, గిరిజన తెగలవారు అక్కడికి తిరిగిరానటం ప్రారంభించారని వలాంగ్‌నుంచి నేను ఇక్కడికి అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

నీఫోలోని తోహిల్ డివిజన్‌లో జరిగిన అతి భీషణ యుద్ధాల్లో ఒకటి వలాంగ్‌లో జరిగింది.

తేజానుంచి వలాంగ్‌కు రోడ్లు లేకందువల్ల అక్కడికి చేరుకోవటానికి 125 మైళ్లు కాలిబాటన నడవవలసివుంది.

అక్టోబర్ లఖరువారంలో చైనీయులు కిబుటూనుంచి ముందుకు నెట్టుకొని వచ్చినప్పుడు వలాంగ్‌లోని మొత్తం జనాభాను తేజా, సాదియాలకు ఖాళీచేయించటం జరిగింది.

చైనీయులు యింకా అక్కడ ఉండగానే భారత పారపాలక బృందం ఒకటి, అక్కడి స్థావరం అధికారి (జేస్ మూవరింటెండెంట్) శ్రీ ఆర్. యం. బరూవా నాయకత్వంలో డిశంబర్ 19 న వలాంగ్‌లో తిరిగి ప్రవేశించింది. చైనీయులు, తామా ప్రాంతాన్ని ఖాళీచేసిన 24 గంటలవరకు ఆయనను ఒక బంగళాలో నిర్బంధించి ఉంచారు.

చైనీయులు ఎప్పుడూ తమ బలాలను రాత్రి వేళల్లో తరలించేవారని తెలుస్తున్నది.

వలాంగ్‌నుంచి ఖాళీచేసి పోయేటప్పుడు చైనీయులు, అక్కడి చుట్టుపట్ల గ్రామాలైన దోంగ్‌ఫా, కడుమ్ యాకుంగ్ గ్రామాల్లోని పశువుల నన్నిటిని విరుచుకుతిన్నారని తెలిసింది.

యుద్ధ నిరమణ ప్రకటించినప్పుడు చైనీయులు, ఐసులాంగ్‌కు 24 మైళ్లదూరంలోకి చేరుకున్నారు.

వలాంగ్‌ను ఆక్రమించుచున్న సమయంలో మిస్మీతెగవారిని తమవైపు లిప్తుకోటానికిగాను చైనీయులు, వలాంగ్, ఐసులాంగ్ మధ్యగల గ్రామాల్లో అనేకసభలు జరిపారని తెలియవచ్చింది.

అనీనిప్రాంతంనుంచి చైనీయులు, ఎనిమిది మంది గిరిజనబాలురను అపహరించుకొనిపోయినట్లు, పెకింగ్‌లోని జాతీయ అల్పసంఖ్యాకుల శిక్షణ కేంద్రంలో శిక్షణ ఇప్పించటానికి వారి పని చేసినట్లు భావిస్తున్నారు.

సుబన్‌సిరి, సియాంగ్, లోహిత్‌డివిజన్‌లోని ప్రజల అద్భుతమైన మనోనిబ్బరంతో ఉన్నారనీ, యుద్ధకృషికిగాను తేజాలో రోడ్ల నిర్మాణ కార్యకలాపాల్లో మజూరీలు లేకుండా పని చేయటానికి మిస్మీతెగలు ముందుకు వస్తున్నారనీ గత వారాంతంలో ఈశాన్యరాష్ట్రాల ఉపమంత్రి ఎంచిన కేంద్ర కమ్యూనికేషన్ల ఉపమంత్రి శ్రీ బి. భగవతి, ప్రధానమంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ డి. ఎరింగ్‌లు నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ వెల్లడించారు.

తెలుగు భాషాసమితి సంతాప తీర్మానం

దేశంలో ప్రతి ఏటా 12 వేల రైలు ప్రమాదాలు

సిబ్బందిలోపం లేదని. రద్దీ ముఖ్య కారణమని జయపాల్ సింగ్ వెల్లడి

బిలాస్‌పూర్, జనవరి 6 :

భారత రైల్వేలలో చిన్నా, పెద్దా కలిసి సాలుకు మొత్తం 12 వేల ప్రమాదాలు జరుగుతున్నాయని రైల్వే ప్రమాద పరిశీలకసంఘం తాత్కాలిక అధ్యక్షులు శ్రీ జయపాల్ సింగ్ నేడు ఇచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వెల్లడి చేశారు.

అయితే ఈ ప్రమాదాలన్నింటిలోను ప్రాణనష్టం సంభవించడంలేదని, అట్టి పెద్ద ప్రమాదాలుమాత్రమే జరుగుతున్నాయని అయన చెప్పారు.

ప్రమాదాలు జరుగుతూ వుండటానికి కారణాలను కొన్నింటిని విపరించారు. ఇందుకు రైల్వే సిబ్బంది సామర్థ్యలోపం కారణం కాదన్నారు. రైళ్లలో రద్దీ తగ్గుపడగోవడం మార్గాలలో రాకపోకల రద్దీఅధికం కావడం ఈ ప్రమాదాలకు ఒక కారణమని శ్రీ సింగ్ చెప్పారు.

అవధ్-తిర్హూత్ మెయిలు ప్రమాదం : ఇద్దరి అరెస్టు

ఉత్తర్ప్రదేశ్‌లోగల బరూరా అనే రైల్వే స్టేషన్ దగ్గర అవధ్-తిర్హూత్ మెయిలు ప్రమాదం సందర్భంలో పోలీసులు నిన్న ఒక డ్రైవరును, ఇద్దరు ఫైర్‌మెన్‌లను నిర్బంధంలోకి తీసుకున్నారు. ఉమేశ్‌నగర్ స్టేషన్‌లోని కాబిన్‌మెన్ ఇంకా పరారీలోనే వున్నారు.

ఈ ప్రమాదంలో చిక్కుకున్న మెయిలు బండిలోని పోస్టల్ బంగీలు చాలావరకు నష్టమైపోయినట్లు భారత తంతితపాలాశాఖ వారు ప్రకటించారు. సరకా అందులో ఏమున్నా బంగీలు, పోస్టు మిగిలివుంటే, వాటిని బట్వాడా చేయడానికి ప్రయత్నాలు జరుగగలవని వీరు బారీచేసిన ప్రకటన తెలియజేస్తున్నది.

రైల్వేమంత్రి విచారం

ఈ రైలు ప్రమాదంపై రైల్వేమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ తన విచారాన్ని ప్రకటించారు. స్థానాన్ని చేరవేయడంలో ఈశాన్య రైల్వే గొప్ప నేర్పుచేసిందనీ, ఇప్పటి ఈ ప్రమాదం జరగడం నిజంగా విచారకరమని అయన అన్నారు.

భూమిసంస్కరణలు: రాజ్యాంగం సవరణ

వచ్చే పార్లమెంటులో బిల్లు రావచ్చని ఛెకో వెల్లడి

ప్రిటేంద్రం, జనవరి 7 : భూమి సంస్కరణలపై కొన్ని తీర్పులను పునస్సమీక్షించుకొని రాజ్యాంగాన్ని సవరించడం నిమిత్తం కేంద్ర ప్రభుత్వం వచ్చే పార్లమెంటు సమావేశంలో సవరణ బిల్లును తీసుకురావచ్చునని కేరళ రెవిన్యూమంత్రి శ్రీ పి. టి. ఛాకో రాష్ట్ర శాసనసభలో వెల్లడిచేశారు.

భూమి సంస్కరణలు సుముగా అమలు జరిగేందుకు రాజ్యాంగరీతి 31 వ ఆర్టికిల్‌ను సవరించాలని కేంద్ర ఇత పూర్వమే నిశ్చయించుకొన్నది.

తెలుసుకొని బాగుపడండి!
పిల్లలు పుట్టుకతో అనుభవించవలసిన పేదరికం అనుభవిస్తున్నారు
తక్కువ అవటం వల్ల అన్ని విధాలా హాయిగా ఉన్నాం!
పెళ్లి అయ్యాక తొలినాళ్లలో కొంత కాలం పిల్లలు పుట్టకుండా మానుకోవాలి.
దాంపత్య సుఖాలు అనుభవించుటకూడా, ఆపరేషను, మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోవడానికి త్రివేంద్రంలోని పెద్ద డాక్టర్లు కనిపెట్టిన, సరళమైన 60 మార్గాలు "సంతానము" అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భం రాకుండా చేసే మార్గాలు, ప్రమాదాలు లేకుండా, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను రోగాలు లేకుండా, పుష్టిగా ఆరోగ్యంగా, ఎక్కువకాలం బ్రతికేలాగా పెంచే మార్గాలు, అవసరమైన పొట్టి, బొమ్మలతోనూ పి.ఎస్.మూర్తి, ఎం.డి. వారు సంతానము అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు అనేక సంవత్సరాల సమస్యలను పరిష్కరించే అపూర్వగ్రంథం మీరు ఉపయోగపడవలసిన పుస్తకం వెల రూ 3.50 పోస్టు ఖర్చులు ఉచితం. పోస్టు సౌకర్యం చురుగులు, అశోకనగరు, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే మీకు కూడా ఒక పుస్తకం వెంటనే వి.పి. పోస్టు ద్వారా పంపబడును...

భద్రతకు, మన్నికకు
ఛాంపియన్
రోలింగు షట్టర్లు
వాడండి.
తయారుచేయువారు
చోడే అప్పారావు & సన్స్
Manufacturers of Small scale Sugar Plants etc
పోస్టు బాక్సు నెం. 8, కాకినాడ (A. P.)

భారత ప్రభుత్వము - అత్యవసర పరిస్థితిలో అపాయాల భీమా

మనదేశములో ఉత్పన్నమైన అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఫ్యాక్టరీలు, గనులు, చమురు ఉత్పత్తి కర్మాగారాలు, ఇంధన వాయువు, విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థలు, తేయాకు తోటలు, నాటుపడవలు మినహాగా దేశమధ్యములో ప్రయాణంచేసే నౌకలు శత్రువులదురాక్రమణకు లోనైతంగానష్టపడటంకాని, పాడయిపోవడం కాని మొదలైన అపాయాలు సంభవిస్తే వాటి పరిష్కారాన్ని భర్తీ చేయడానికిగాను మన పార్లమెంటు అత్యవసర పరిస్థితిలో అపాయాల (సరుకుల) భీమా చట్టం 1962 (1962 కి చెందిన 62) ని, అత్యవసర పరిస్థితిలో అపాయాల (ఫ్యాక్టరీల) భీమా చట్టం 1962 (1962 కి చెందిన 63) ని అమలులోనికి తీసుకువచ్చింది.

(2) కేంద్ర ప్రభుత్వం (1) అత్యవసర పరిస్థితిలో అపాయాల (సరుకుల) భీమా పథకం, (2) అత్యవసర పరిస్థితిలో అపాయాల (ఫ్యాక్టరీల) భీమా పథకం అనే ఈ రెండు పథకాలనూ ఏర్పాటుచేసి, తదనుగుణంగా ప్రకటనలను జారీ చేశాయి. పై చట్టాలకు సంబంధించిన పథకాలు, ప్రకటనలు 1962 డిసెంబరు 28 వ తేదీ అసాధారణ భారత గెజెటులో ప్రకటింపబడింది. ఈ రెండు చట్టాలూ, వాటిని అనుసరించి ప్రవేశపెట్టబడిన ఈ పథకాలూ 1963 జనవరి 1 వ తేదీనుండి అమలులోనికి వస్తాయి

3. అత్యవసర పరిస్థితిలో అపాయాల (సరుకుల) భీమా పథకం ప్రకారం విక్రయానికిగాని, సరఫరాకిగాని ఉంచిన సరుకులను భీమా చేయడానికి వీలు కలుగుతుంది. ఈ చట్టములోని సెక్షను 3 (2) లో ఉదహరింపబడిన సరుకులుమాత్రం కేంద్ర ప్రభుత్వము ప్రత్యేకముగా జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఈ చట్టపు నిబంధనలనుంచి మినహాయింపబడతాయి. ఈవిధముగా మినహాయింపబడిన సరుకులలో బొగ్గు, ముడి ఖనిజాలలో చాలా రకాలు అభ్రకం, ఉప్పు మినహాగా లోహాతర ఖనిజ, కీలా ఖనిజములు, చీనా బంకమన్ను, ముడిరాతివార (యాస్బెస్టాస్), యాస్బెసాస్ సిమెంటు, సిమెంటు క్లింకర్‌తోసహా సిమెంటు, సున్నం, ఇటకలు, పెంకులు, సిమెంటు యాస్బెసాస్‌లతో చేసిన గొట్టాలు, రేకులు, ఇంటికప్పుకిపనికి పలకలు, గ్రానైట్ బ్లాకులు, కొన్ని రకాల రాతి వస్తువులు, అన్ని రకాల కాంక్రీటు వస్తువులు, లోహపురద్దీ—ముఖ్యంగా ఇనుము, ఉక్కుపురద్దీ, తయారు చేయబడిన లోహాలు, ముత్యాలు, విలువైన రాళ్ళు, పగడ, వజ్రాలు, వర్ణచిత్రాలు, కళాఖండాలు, అచ్చుయంత్రాలు, ఏబది సంవత్సరాలకుమించి అంతక్రితం ప్రచురింపబడిన పుస్తకాలు, ఇంధనవాయువు, నీరు, విద్యుచ్ఛక్తి అమలులోవున్న భీమా పథకాలక్రింద ఇప్పటికే రక్షింపబడిన వస్తువులు ఉంటాయి. ఈవిధముగా మినహాయింపబడిన వస్తువుల పూర్తిపట్టిక 1962 డిసెంబరు 26 వ తేదీని వెలువడిన కేంద్ర ప్రభుత్వ ప్రకటన నం. ఎఫ్. 112 (16) ఐ ఎస్ ఎస్ (1)/62 లో లభిస్తుంది.

4. భీమా పాలసీ అమలులోనికి వచ్చే సమయములోవున్న ఆ సరుకుల ధరనుబట్టి, ఆ సరుకుల భీమా చేయదగిన విలువ అంచనా చేయవలసి ఉంటుంది. 1963 జనవరి 1 వ తేదీనుండి ఏ ప్రెసిడెన్సీ పట్టణంలోగాని, జిల్లాలోగానివుండే రూ. 30,000 కు మించిన విలువగల సరుకులను విధిగా భీమా చేసి తీరాలి. పై పరిమితికి మించిఉన్న సరుకులను భీమా చేయవలసిన వ్యక్తి ఏ జిల్లాలోనైనా ఆ విధంగా భీమాచేసిఉంటే, అతడు ఏ ఇతర ప్రెసిడెన్సీ పట్టణంలోగాని, జిల్లాలోగాని భీమా చేయనవసరంలేదు. కాని, ఆ ప్రెసిడెన్సీ పట్టణంలోగాని, జిల్లాలోగాని ఉన్న సరుకులు పై పరిమితి విలువకుమించి ఉండరాదు. రవాణాలోవున్న సరుకులనుకూడా భీమా చేయవచ్చును. అలాంటి సరుకులు ఏజిల్లానుంచి రవాణా చేయబడినాయో ఆ జిల్లాలో ఆ సరుకులు ఉన్నట్లు పరిగణింపబడతాయి.

5. ఈ పథకం ప్రకారం విధిగా భీమా చేయ నవసరంలేని వస్తువులు కూడా సెక్షన్ 3 యొక్క సబ్—సెక్షన్ (2) ప్రకారం మినహాయింపబడకపోతే, ఇచ్ఛికంగా వీటిని భీమా చేసుకొనవచ్చును.

6. 1963 మార్చి 31 వ తేదీలో అంతమయ్యే క్వార్టరుకు సరుకులు భీమా చేయదగిన విలువ ననుసరించి, నూరు రూపాయలకుగాని, వీటిలో భాగానికిగాని చెల్లించవలసిన ప్రీమియం 15 (పదిహేను) నయాపైసలు ఉంటుంది. 1963 జనవరి 1 వ తేదీనాడు భీమా చేయదగిన వస్తువులకు ఇది వర్తిస్తుంది. ఈ ప్రీమియమును 1963 జనవరి 1వ తేదీనుండి 30రోజులలోపుగాచెల్లించవలసి ఉంటుంది. సరుకులను భీమా చేయదలచు కొన్న ఏ వ్యక్తి అయినా కేంద్రప్రభుత్వముపేరిట "LXIA—జాతీయ అత్యవసరపరిస్థితి 1962 కి సంబంధించిన రాజడులు—కేంద్రపు అత్యవసర పరిస్థితిలో అపాయాల(సరుకుల)భీమా పథకం" అనే పద్దుక్రింద జమ కట్టవచ్చును. దీనిని ఏ ప్రభుత్వపు ట్రెజరీలోనైనా చెల్లించవచ్చును.

7. అత్యవసర పరిస్థితిలో అపాయాల (ఫ్యాక్టరీల) భీమా పథకం 1948 ఫ్యాక్టరీల చట్టములోని సెక్షన్ 2 (ఎమ్) లో వివరింపబడిన సంస్థలకు, నిర్మాణాలకు వర్తించుతుంది. వీటికి మినహాయింపు లేకుండవు. ఫ్యాక్టరీ భవనాలు, యంత్రము, యంత్ర సామగ్రి, ఫ్యాక్టరీలో ఉపయోగించే సరుకులు అత్యవసర పరిస్థితిలో అపాయాల (సరుకుల) భీమా చట్టం క్రిందికిరాని మేరకు విధిగా భీమా చేయదగినవి అవుతాయి. ఇవి 1963 జనవరి 1 వ తేదీనుండి అమలులోనికి వచ్చే పథకంలోని తగు చట్టంక్రిందికి వస్తాయి. నిర్మాణం పూర్తిఅయిన ఫ్యాక్టరీలకు ఈ భీమా విధిగా వర్తిస్తుంది. నిర్మాణంలోఉన్న ఫ్యాక్టరీలకు భీమా చేయడం ఐచ్ఛికము. పూర్తి అయిన నిర్మాణాలకు భీమా చేయదగు విలువ పాలసీలు అమలులోనికి వచ్చే సమయానికి ఉండే బజారు ధరనుబట్టి అంచనా వేయబడుతుంది. నిర్మాణంలోఉండే వాటి విలువ క్వార్టరు చివరన వాటికి ఉండబోయే విలువ అంచనానుబట్టి అంచనా వేయబడుతుంది. 1963 మార్చి 31 వ తేదీలో అంతమయ్యే క్వార్టరుకు ఫ్యాక్టరీని భీమా చేయదగిన విలువ

నరుసరించి నూరు రూపాయలకుగాని, వాటిలో భాగానికిగాని చెల్లించవలసిన ప్రీమియం 25 (ఇరవైఐదు) నయాపైసలు ఉంటుంది. ఇప్పుడుఉన్న ఫ్యాక్టరీలకు ఈ ప్రీమియమును 1963 జనవరి 31 వ తేదీ లోపుగా చెల్లించవలసి ఉంటుంది. తను ఆస్తికి భీమా చేయదలచుకున్న ఏ వ్యక్తి అయిన కేంద్ర ప్రభుత్వముపేరిట "LXIA జాతీయ అత్యవసర పరిస్థితి, 1962 కి సంబంధించిన రాజడులు—కేంద్రపు అత్యవసర పరిస్థితిలో అపాయాల (ఫ్యాక్టరీల) భీమా పథకం" అనే పద్దుక్రింద 1963 జనవరి 31 వ తేదీలోపుగా చెల్లించవచ్చును.

8. గనులు, చమురు ఉత్పత్తి కర్మాగారాలు, ఇంధనవాయువు, విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థలు, తేయాకు తోటలలోని తేయాకు నాటు రూ.2,500 కు మించి నష్టపరిహారమిచ్చుముందు ప్రయాణంచేసే నౌకలకు అత్యవసర పరిస్థితిలో అపాయాల (ఫ్యాక్టరీల భీమా చట్టపు పరిధి క్రిందికి వస్తుంది. ఈచట్టములో తదుపరిచేపడిన షరతులు పైవాటికికూడ వర్తిస్తాయి. తోటలలో వుండే తేయాకు నాటుయొక్క విలువను కట్టడంలో ఉత్పన్నమయే సాధక బాధకాలను అధిగమించడానికై అత్యవసర పరిస్థితిలో అపాయాల (ఫ్యాక్టరీల భీమా చట్టపు పరిధిలోకి తేయాకు నాటు కూడా వస్తుంది. ఈ చట్టములోని సెక్షను 3 (2) లో ఉదహరింపబడిన సరుకులుమాత్రం కేంద్ర ప్రభుత్వము ప్రత్యేకముగా జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఈ చట్టపు నిబంధనలనుంచి మినహాయింపబడతాయి. ఈవిధముగా మినహాయింపబడిన సరుకులలో బొగ్గు, ముడి ఖనిజాలలో చాలా రకాలు అభ్రకం, ఉప్పు మినహాగా లోహాతర ఖనిజ, కీలా ఖనిజములు, చీనా బంకమన్ను, ముడిరాతివార (యాస్బెస్టాస్), యాస్బెసాస్ సిమెంటు, సిమెంటు క్లింకర్‌తోసహా సిమెంటు, సున్నం, ఇటకలు, పెంకులు, సిమెంటు యాస్బెసాస్‌లతో చేసిన గొట్టాలు, రేకులు, ఇంటికప్పుకిపనికి పలకలు, గ్రానైట్ బ్లాకులు, కొన్ని రకాల రాతి వస్తువులు, అన్ని రకాల కాంక్రీటు వస్తువులు, లోహపురద్దీ—ముఖ్యంగా ఇనుము, ఉక్కుపురద్దీ, తయారు చేయబడిన లోహాలు, ముత్యాలు, విలువైన రాళ్ళు, పగడ, వజ్రాలు, వర్ణచిత్రాలు, కళాఖండాలు, అచ్చుయంత్రాలు, ఏబది సంవత్సరాలకుమించి అంతక్రితం ప్రచురింపబడిన పుస్తకాలు, ఇంధనవాయువు, నీరు, విద్యుచ్ఛక్తి అమలులోవున్న భీమా పథకాలక్రింద ఇప్పటికే రక్షింపబడిన వస్తువులు ఉంటాయి. ఈవిధముగా మినహాయింపబడిన వస్తువుల పూర్తిపట్టిక 1962 డిసెంబరు 26 వ తేదీని వెలువడిన కేంద్ర ప్రభుత్వ ప్రకటన నం. ఎఫ్. 112 (16) ఐ ఎస్ ఎస్ (1)/62 లో లభిస్తుంది.

4. భీమా పాలసీ అమలులోనికి వచ్చే సమయములోవున్న ఆ సరుకుల ధరనుబట్టి, ఆ సరుకుల భీమా చేయదగిన విలువ అంచనా చేయవలసి ఉంటుంది. 1963 జనవరి 1 వ తేదీనుండి ఏ ప్రెసిడెన్సీ పట్టణంలోగాని, జిల్లాలోగానివుండే రూ. 30,000 కు మించిన విలువగల సరుకులను విధిగా భీమా చేసి తీరాలి. పై పరిమితికి మించిఉన్న సరుకులను భీమా చేయవలసిన వ్యక్తి ఏ జిల్లాలోనైనా ఆ విధంగా భీమాచేసిఉంటే, అతడు ఏ ఇతర ప్రెసిడెన్సీ పట్టణంలోగాని, జిల్లాలోగాని భీమా చేయనవసరంలేదు. కాని, ఆ ప్రెసిడెన్సీ పట్టణంలోగాని, జిల్లాలోగాని ఉన్న సరుకులు పై పరిమితి విలువకుమించి ఉండరాదు. రవాణాలోవున్న సరుకులనుకూడా భీమా చేయవచ్చును. అలాంటి సరుకులు ఏజిల్లానుంచి రవాణా చేయబడినాయో ఆ జిల్లాలో ఆ సరుకులు ఉన్నట్లు పరిగణింపబడతాయి.

5. ఈ పథకం ప్రకారం విధిగా భీమా చేయ నవసరంలేని వస్తువులు కూడా సెక్షన్ 3 యొక్క సబ్—సెక్షన్ (2) ప్రకారం మినహాయింపబడకపోతే, ఇచ్ఛికంగా వీటిని భీమా చేసుకొనవచ్చును.

6. 1963 మార్చి 31 వ తేదీలో అంతమయ్యే క్వార్టరుకు సరుకులు భీమా చేయదగిన విలువ ననుసరించి, నూరు రూపాయలకుగాని, వీటిలో భాగానికిగాని చెల్లించవలసిన ప్రీమియం 15 (పదిహేను) నయాపైసలు ఉంటుంది. 1963 జనవరి 1 వ తేదీనాడు భీమా చేయదగిన వస్తువులకు ఇది వర్తిస్తుంది. ఈ ప్రీమియమును 1963 జనవరి 1వ తేదీనుండి 30రోజులలోపుగాచెల్లించవలసి ఉంటుంది. సరుకులను భీమా చేయదలచు కొన్న ఏ వ్యక్తి అయినా కేంద్రప్రభుత్వముపేరిట "LXIA—జాతీయ అత్యవసరపరిస్థితి1962 కి సంబంధించిన రాజడులు—కేంద్రపు అత్యవసర పరిస్థితిలో అపాయాల(సరుకుల)భీమా పథకం" అనే పద్దుక్రింద జమ కట్టవచ్చును. దీనిని ఏ ప్రభుత్వపు ట్రెజరీలోనైనా చెల్లించవచ్చును.

7. అత్యవసర పరిస్థితిలో అపాయాల (ఫ్యాక్టరీల) భీమా పథకం 1948 ఫ్యాక్టరీల చట్టములోని సెక్షన్ 2 (ఎమ్) లో వివరింపబడిన సంస్థలకు, నిర్మాణాలకు వర్తించుతుంది. వీటికి మినహాయింపు లేకుండవు. ఫ్యాక్టరీ భవనాలు, యంత్రము, యంత్ర సామగ్రి, ఫ్యాక్టరీలో ఉపయోగించే సరుకులు అత్యవసర పరిస్థితిలో అపాయాల (సరుకుల) భీమా చట్టం క్రిందికిరాని మేరకు విధిగా భీమా చేయదగినవి అవుతాయి. ఇవి 1963 జనవరి 1 వ తేదీనుండి అమలులోనికి వచ్చే పథకంలోని తగు చట్టంక్రిందికి వస్తాయి. నిర్మాణం పూర్తిఅయిన ఫ్యాక్టరీలకు ఈ భీమా విధిగా వర్తిస్తుంది. నిర్మాణంలోఉన్న ఫ్యాక్టరీలకు భీమా చేయడం ఐచ్ఛికము. పూర్తి అయిన నిర్మాణాలకు భీమా చేయదగు విలువ పాలసీలు అమలులోనికి వచ్చే సమయానికి ఉండే బజారు ధరనుబట్టి అంచనా వేయబడుతుంది. నిర్మాణంలోఉండే వాటి విలువ క్వార్టరు చివరన వాటికి ఉండబోయే విలువ అంచనానుబట్టి అంచనా వేయబడుతుంది. 1963 మార్చి 31 వ తేదీలో అంతమయ్యే క్వార్టరుకు ఫ్యాక్టరీని భీమా చేయదగిన విలువ

చేయడానికి ఏర్పాట్లు చేశారనే విషయంకాని మీకు తెలుసునా?

11. ఈ ప్రణాళిక ప్రకారం మీరు ఒకటికాని, అంతకుమించికాని పాలసీలను ఈ మూడు మాసాలకూ తీసుకుని ఉన్నట్లైతే దరఖాస్తులో ఈ క్రింది భాగాన్ని పూర్తి చేయండి. లేకుంటే దీనిని కొట్టివేయండి.

ఈ మూడు మాసాలకూ నాకు/మాకు గల జారీ చేయబడిన పాలసీల వివరాలు ఇవి :

సరుకుల పేరు	జారీచేసిన తేదీలు (స్థితి వివరాలు)	మొత్తం	ఫ్యాక్టరీల పేరు

పై వాజ్మూలం, వివరాలూ, సత్యమైనవని నేను, మేము అధికార పూర్వకముగా చెప్తూ, భారత ప్రభుత్వముతో స్టాండర్డు పాలసీ ప్రకారం నా/మా తరపున అత్యవసర పరిస్థితిలో అపాయాల (సరుకుల) భీమా చట్టం ఒప్పందాన్ని చేసుకొనవలసినదిగా కోరుతూ, దానికి నేను మేము అంగీకరించుటకు సమ్మతిస్తున్నాను.

ఈ దరఖాస్తు భారతాధ్యక్షునకు మరియు నాకు/మాకు మధ్య ఒప్పందానికి అధారముగా ఉండగలదని కూడా నేను/మేము ఇందుమూలముగా అంగీకరిస్తున్నాము.

నేను/మేము రూ..... కి..... లేదీ గల చలానను దీనితో జతపరచుతున్నాము. ఈ చలాను.....పట్టణములో గల

* ట్రెజరీ
* రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
* స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

లో చెల్లించబడినది.

దరఖాస్తుదారుని సంతకం.....తేదీ.....

(*వీటిలో అవసరంలేనివాటిని కొట్టివేయండి)

అత్యవసర పరిస్థితిలో అపాయాల(ఫ్యాక్టరీల భీమా చట్టం (1962కు చెందిన 63)

ఈ చట్టం క్రింద భీమా చేయదగిన ఆస్తికి దరఖాస్తు ఫారం.

నం.....

1. దరఖాస్తుదారుని పేరు.
2. చిరునామా.
3. వ్యాపారం.
4. స్థలం అవరణం వివరణ.
5. 1948 ఫ్యాక్టరీల చట్టములోని సెక్షన్ 2 (ఎమ్) లో వర్ణింపబడినట్లు ఆ ఆవరణలు, ఫ్యాక్టరీయేనా?
6. కాకపోయినట్లైతే,ఆఆవరణలలోనిర్మాణం కొనసాగుతూంటే,నిర్మాణం పూర్తి కాగానే అది ఫ్యాక్టరీక్రింద వస్తుందా?
7. భీమా చేయవలసిన ఆస్తి ఏ తేదీనాడు భీమాచేయదగినదిగావరిగణింపబడినది?
8. భీమా చేయబోయే ఆస్తితో మీకుండే సంబంధం ఏమిటి?
9. 1948 ఫ్యాక్టరీలచట్టములోని సెక్షన్ 2 (ఎమ్) కు లోబడి ఫ్యాక్టరీ మీ ఆక్రమణలో ఉండి, మీరు ఆ ఆస్తికి స్వంతదారు అయి వుండకపోతే ఈ క్రింది వివరాలను తెలియజేయండి:
(1) స్వంతదారుని పేరు, చిరునామా.
(2) ఈ భీమా చేయవలసినదిగా స్వంతదారు మిమ్మలను కోరినారా?
(3) కోరి ఉండకపోయినట్లైతే, స్వంతదారు కూడా భీమాకు దరఖాస్తు చేస్తున్నారనే విషయం మీకు తెలుసునా?
10. భీమా చేయదలచిన ఆస్తి వివరాలు:
11. భీమా చేయదలచిన ఆస్తికి చెందిన కట్టడాలు, యంత్రాలు, యంత్ర సామగ్రి, ఇతర వస్తువులు, అగ్నిప్రమాదాలు, జలప్రమాదాలకు రక్షణగా భీమా చేయబడినవా?
12. చేయబడినట్లైతే ఈ క్రింది వివరాలను ఇవ్వండి.
(ఎ) భీమా చేసిన వారి పేరు.
(బి) భీమా చేసిన మొత్తం ఈ క్రిందివాటిపై
(1) కట్టడాలు రూ.....
(2) యంత్రాలు, యంత్ర సామగ్రి, ఇతర వస్తువులు రూ.....
మొత్తం రూ.....
13. భీమా చేయదగిన విలువ అనగా భీమా చేసే వస్తువులపై క్లీటించే విలువ (డిప్రీసియేషను) పోగా దరఖాస్తుచేసిన తేదీ నాటికి ఆ యా వస్తువుల నికర పైన విలువ:
నిర్మాణములోవున్న పనుల విషయంలో భీమా అమలులోనికి వచ్చే క్వార్టరు ఆఖరి రోజునాటికి వాటి విలువ ఎంత అని అంచనా వేయబడింది.
(ఎ) కట్టడాలు రూ.....
(బి) యంత్రాలు, యంత్ర సామగ్రి, ఇతర వస్తువులు రూ.....
మొత్తం రూ.....
సూచన:—13 వ మరియు 14 వ ప్రశ్నలకు సమాధానాల నిచ్చేటప్పుడు (ఎ)(బి)ల మధ్య వేరు వేరు మొత్తాలను చెప్పవలసి ఉంటుంది. కాని, ప్రతి బ్లాక్ ఎదుటా వేరు వేరు మొత్తాలను చెప్పనవసరం లేదు. క్లెయిమ్ చేయవలసివస్తే మాత్రం ఆ విధంగా క్లెయిమ్‌చేసేవారు వాటి వాటి విలువలను ఏ విధంగా అంచనా వేశారో వివరించవలసి ఉంటుంది.
(1) భీమా చేయవలసిన ఆస్తిపైన ఇంకెవరికైనా భీమా చేయవలసిన అవసరం ఉన్నదా?
(2) ఉన్నట్లైతే, వివరాలు ఇవ్వండి: భీమా మొదలు కావలసిన తేదీ: పై వాజ్మూలం, వివరాలూ సత్యమైనవని నేను మేము అధికార పూర్వకముగా చెప్తూ, భారత ప్రభుత్వముతో స్టాండర్డు పాలసీ ప్రకారం అత్యవసర పరిస్థితిలో అపాయాల (సరుకుల) భీమా చట్టం ఒప్పందాన్ని చేసుకొనవలసినదిగా కోరుతూ, దానికి నేను మేము అంగీకరించుటకు సమ్మతిస్తున్నాము.
14. భీమా చేయదగిన విలువ అనగా భీమా చేసే వస్తువులపై క్లీటించే విలువ (డిప్రీసియేషను) పోగా దరఖాస్తుచేసిన తేదీ నాటికి ఆ యా వస్తువుల నికర పైన విలువ:
(ఎ) భీమా చేసినవారి పేరు:
(బి) భీమా చేసిన మొత్తం—ఈ క్రింది నాటిపై
(i) దేశ మధ్యములో ప్రయాణముచేసే నౌకలు (నౌకయొక్క స్థూల భాగము, దానిలోని యంత్రాలు, తదితర సామగ్రితో సహా) రూ.
(ii) నౌకలు ఉపయోగార్థం నిలువచేయబడిన స్టోర్సు, ఇంధనము రూ
మొత్తం. రూ.
10. భీమా చేయదగిన విలువ—అనగా భీమా చేసే వస్తువులపై క్లీటించే విలువ (డిప్రీసియేషను) పోగా దరఖాస్తుచేసిన తేదీ నాటికి ఆ యా వస్తువుల నికరమైన విలువ:
(ఎ) దేశ మధ్యములో ప్రయాణముచేసే నౌకల (నౌక యొక్క స్థూల భాగము, దానిలోని యంత్రాలు, తదితర సామగ్రితో సహా) రూ.
(బి) నౌకలు ఉపయోగార్థం నిలువ చేయబడిన స్టోర్సు, ఇంధనము యొక్క విలువ. ..... రూ.
మొత్తం. ..... రూ.
11. పనులు నిర్మాణ స్థితిలో ఉంటే, భీమా అమలులోనికివచ్చిన క్వార్టరు ఆఖరిరోజున ఈ క్రిందివాటి విలువ అంచనా ఎంత ?
(ఎ) దేశ మధ్యములో ప్రయాణముచేసే నౌకలు (నౌకయొక్క స్థూలభాగము, దానిలోని యంత్రాలు, తదితర సామగ్రి (రూ.
(బి) నౌకలు ఉపయోగార్థం నిలువచేయబడిన స్టోర్సు, ఇంధనము యొక్క విలువ. ..... రూ.
మొత్తం. రూ.
సూచన : 10 వ మరియు 11 వ ప్రశ్నలకు సమాధానముగా (ఎ) మరియు (బి) పద్దుల క్రింద వేరువేరు మొత్తాలను చెప్పవలసి ఉంటుంది.
12. (f) భీమా చేయవలసిన సరుకులపైన ఏ ఇతర వ్యక్తికైనా భీమా చేయవలసిన అవసరం ఉన్నదా ?
(ii) భీమా చేయవలసిన సరుకులపైన ఏ ఇతర వ్యక్తికైనా భీమా చేయవలసిన అవసరం ఉన్నదా ?
ఉన్నట్లయితే, వివరాలను ఇవ్వండి.
13. భీమా అరంభం కావలసిన తేదీ :
పై వాగ్మూలం, వివరాలూ సత్యమైనవని నేను మేము అధికారపూర్వకముగా చెప్తూ, భారత ప్రభుత్వముతో స్టాండర్డు పాలసీ ప్రకారం అత్యవసర పరిస్థితిలో అపాయాల (ఫ్యాక్టరీల) భీమా చట్టం ఒప్పందాన్ని చేసుకొనవలసినదిగా కోరుతూ, దానికి నేను/మేము అంగీకరించుటకు సమ్మతిస్తున్నాము.
ఈ దరఖాస్తు భారతాధ్యక్షునకు మరియు నాకు/మాకు మధ్య ఒప్పందానికి ఆధారముగా ఉండగలదని కూడా నేను మేము ఇందుమూలముగా అంగీకరిస్తున్నాము.
నేను/మేము రూ..... కి..... తేదీ గల చలానను దీనితో జతపరచుతున్నాము.
ఈ చలాను ..... పట్టణములో గల .....
* ట్రెజరీ
* రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
* స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లింపబడినది.

తేదీ....., దరఖాస్తుదారుని సంతకం.

(*వీటిలో అవసరములేనివాటిని కొట్టివేయండి.)

DA 62/669

అత్యవసర పరిస్థితిలో అపాయాల (సరుకుల) భీమా చట్టం, 1962 (1962 కి చెందిన 62)

ఈ చట్టం క్రింద భీమా చేయదగిన సరుకులకు దరఖాస్తు ఫారం.

నం.....

1. దరఖాస్తుదారుని పేరు.
2. చిరునామా.
3. వృత్తి.
4. భీమా చేయవలసిన సరుకులు.
5. వస్తువులస్థితి, (పలి రాజధాని పట్టణము. లేక జిల్లాలోఉండే సరుకుల యొక్క భీమా విలువ వేరుగా చెప్పవలసి ఉంటుంది.
6. పూర్తి విలువ అంచనా (భీమా చేయవలసినది ఈ విలువకే) రూ.....
7. (ఎ) ఈ చట్టంక్రింద సరుకులు విధిగా భీమా క్రిందికి వచ్చినవేది.
(బి) భీమా వచ్చికమైనదైతే భీమా ఆరంభం కావలసిన తేది.
8. సరుకులు అగ్ని, జల, ప్రమాదము లేక ఎగుమతి, బుణ భీమా, ప్రమాదాలకై ఇన్సూరు చేయబడినవా? అవిధముగా చేయబడినట్లైతే
(ఎ) భీమా చేసినవారి పేరు.
(బి) పాలసీ నంబరు.
(సి) భీమా చేయబడిన మొత్తంరు....
9. భీమా చేయవలసిన సరుకులపైన ఏ ఇతర వ్యక్తికైనా భీమా చేయవలసిన అవసరం ఉన్నదా? ఉన్నట్లైతే వివరాలను ఇవ్వండి.
10. 4 వ సెక్షను ప్రకారం మీరు ఆ సరుకులకు యజమాని అయిఉండకపోతే ఈ క్రిందివాటికి సమాధానాలు ఈయవలసి ఉంటుంది.
(1) యజమాని పేరు, చిరునామా.
(2) భీమా చేయవలసిన సరుకులపై మీకుఏవిధమైనసంబంధముంది?
(3) మీరు కొనసాగించే వ్యాపారంకోసం దానికి సంబంధించి, వ్యాపార నిర్వహణలో మీవద్ద సరుకులుఉన్నట్లయితే అవి మీ ఆధీనంలో ఎందుకు ఉన్నాయో తెలియజేయండి.
(4) ఆ సరుకుల యజమాని కూడా వాటిని భీమా చేశారనికాని, భీమా

పాయింట్లు వచ్చినవి.

ఆంధ్ర-మద్రాసుపోటీ స్కోరు :

ఆంధ్ర: మొదటి ఇన్నింగ్స్—193.

(బి. రామప్రసాద్—4, సి. రామస్వరూప్ 36, కె. నాయన-79, ఎమ్. శ్యామ్—4, బి. ఆర్. పటేల్—4 కె. ఎస్. పద్మనాభం—28, వి. తంబు-0, ఆర్. పి. గుప్త—7, కె. నబీరుద్దీన్—0, ఎమ్. ఎమ్. హుస్సేన్—4, డి. ఏ. ఎస్ మూర్తి (బ్యాట్‌కాలేదు)—12 ఎక్స్ట్రాలు—15; కృపాల్‌సింగ్ నాగులువికెట్లు, చంద్రశేఖరన్ మూడువికెట్లు నష్టపరిచారు)

మద్రాసు: మొదటి ఇన్నింగ్స్—272.

(మోహన్‌రాయ్—25, చెల్లయ్య 33, మీల్కాసింగ్—2, కృపాల్‌సింగ్—30, కృష్ణస్వామి 50, నుణి—25, చంద్రశేఖరన్—36; నబీరుద్దీన్, గుప్తవారి ఒకవికెట్. పటేల్, మూర్తి చెరి రెండువికెట్లు నష్టపరిచారు).

ఆంధ్ర: రెండవ ఇన్నింగ్స్—97.

(రామప్రసాద్—3, రామస్వరూప్—0, నాయన—42 శ్యామ్—0, పటేల్—25, పద్మనాభం—1, మూర్తి—11, తంబు (బ్యాట్ కాలేదు) 10-గుప్త—2, హుస్సేన్—0, నబీరుద్దీన్—1, ఎక్స్ట్రాలు—2; మోహన్‌రాయ్ రెండువికెట్లు,కృపాల్ మూడువికెట్లు, వి. వి. కుమార్ నాలుగువికెట్లు నష్టపరిచారు).

మద్రాసు, రెండవ ఇన్నింగ్స్—ఒక వికెట్‌కు 22.

తాడేపల్లిపై తెనాలి విజయం

విజయవాడ క్రికెట్ పోటీ ఫలితం

విజయవాడ, జనవరి 5 :

నేడు జరిగిన వెల్‌కం క్రికెట్ టోర్నమెంట్‌లో చంద్రశేఖర్ బవులింగ్ ప్రతిభవల్ల కాస్మో పాలిటిక్ క్రికెట్‌క్లబ్, తెనాలి క్రిష్ణా సిమెంట్స్ క్రికెట్ క్లబ్, తాడేపల్లిపై ఘన విజయం సాధించుకొనింది.

స్కోరు వివరములు: క్రిష్ణా సిమెంట్స్ క్రికెట్ క్లబ్: 50 (డేవిడ్ 15, చంద్రశేఖర్ 21 పరుగులకు 6 వికెట్లు తీశారు' కాస్మో పాలిటన్ క్రికెట్ క్లబ్: 3 వికెట్లకు 56 చంద్రశేఖర్.12 నాటౌట్), టి. వి. ఆర్. మూర్తి 24 పరుగులకు 3 వికెట్లుతీశారు.)

క్రీడారంగం

జాతీయ బాల్ బాడ్మింటన్ పోటీలు :

హైదరాబాద్ జట్టుకు పిచ్చయ్య నాయకత్వం

హైదరాబాద్, జనవరి 6 : తుంగభద్ర ఆనకట్టప్రాంతంలో జనవరి తొమ్మిదవతేదీ నుంచి 14 వ తేదీవరకు జరుగగల ఎనిమిదవ జాతీయ బాల్ బాడ్మింటన్ పోటీలకు శ్రీ జె. పిచ్చయ్య కెప్టెనుగా హైదరాబాద్ జట్టు ఎన్నికైనది.

హైదరాబాద్ టీములో క్రింది ఆటగాళ్ళు కలరు :

జె. పిచ్చయ్య (కెప్టెన్), అహమ్మద్ హుస్సేన్(వైస్ కెప్టెన్), ఇస్సార్, ఇక్బల్, ఎన్. వెంకటేశ్వరరావు,ఎమ్. వెంకట్రాయుడు, ఏ. గోపాలరావు.

శ్రీ సయ్యద్ సజ్జాద్ ఆలీ మేనేజర్‌గా వ్యవహరిస్తారు.

హైదరాబాద్‌లో షటిల్ పోటీలు

గోయెల్, శేఠ్ ప్రభృతుల ఎంటీలు

హైదరాబాద్, జనవరి 6 : ఏడవ దక్షిణ భారత షటిల్ కాక్ బాడ్మింటన్ పోటీలు ఫిబ్రవరి మూడవతేదీనుంచి ఆరవతేదీవరకు ఇక్కడ జరుగగలవు.

జాతీయ ఛాంపియన్ సు రేష్ గోయెల్, మాజీ ఛాంపియన్ శ్రీ టి. ఎస్. శేఠ్, కుమారి మీనాక్షి మున్నగు మేటిక్రీడాకారులు ఈవరకే ఎంట్రీలు పంపారు.

ఆంధ్రప్రదేశ్ షటిల్ బాడ్మింటన్‌సంఘం ఈ పోటీలను నిర్వహిస్తున్నది.

ఆంధ్రపై మద్రాసు 9 వికెట్లతో గెలుపు

జాతీయ క్రికెట్ పోటీ ఫలితం

మద్రాసు, జనవరి 6 : రంజీట్రోఫీ భారతీయ క్రికెట్ దక్షిణమండలం పోటీలో మద్రాసు ఆంధ్రను తొమ్మిదివికెట్ల తేడాతో ఓడించింది. మూడురోజులు జరుగవలసిన మ్యాచి రెండురోజులలోనే పూర్తి అయింది.

ఈ గెలుపుద్వారా మద్రాసుకు మొత్తం పదిపాయింట్లు లభించినవి. వీటిలో ఎనిమిది గెలుపునకు, ఒకటి శీఘ్రగతిని పరుగులుచేసినందుకు, ఒకటి ఓవర్‌కు నాలుగుకుమించి పరుగులు గావించినందుకు.

దక్షిణమండలం లీగ్‌పోటీలో 36పాయింట్లు సంపాదించి హైదరాబాద్ ప్రథమస్థానం, 33 పాయింట్లు సంపాదించి మద్రాసు ద్వితీయస్థానం వహించినవి. ఆంధ్రకు ఆరు

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జనవరి 7 : శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్ గంజ్ హైదరాబాదు.

1. సన్నబియ్యం	59/75
2. దొడ్డుబియ్యం	44/46
3. అక్కుళ్ళబియ్యం	45.50/48
4. నంబరు 19 బియ్యం	48/52
5. గొటిబియ్యం	
6. నెం. 24 బియ్యం	64/65
7. ఎస్. కె. కేబియ్యం	62.00
8. కుసుమ బియ్యం	49 59
9. కె. 12 బియ్యం	62.00

SCI

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: స్టీల్ స్ట్రీట్ హౌస్, 4 వఅంతస్తు, దీనదయాళ్ రోడ్, బొంబాయి-1.

మద్రాసు-నాగపట్నం/సింగపూర్ సర్వీసు

t.s.s. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'

తేది 10-1-63 మద్రాసు నుండియు, తేది 11-1-63 నాగపట్నం నుండియు సైనికులు బయలుదేరిపోవును. మద్రాసులో నౌక యెక్కు యేర్పాట్లు ఉ. 11 గంటలకు నార్త్ క్వే యందు ప్రారంభమగును. నౌక సా. 4 గంటలకు లేవ వదులును. మ. 2 గంటలకు తర్వాత వైద్యపరీక్షకు వోజరగు ప్రయాణీకులు, నౌకలో ఎక్కు లాంఛనములకు అవసరముగా వచ్చినవారగుదురు. కాన ఈ ప్రయాణమునకు అనుమతింపబడరు.

ఏజంటు:
కే.పి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్:22761 తంతి:"SHIPINDIA"

RPC 390

TOP PRIORITY PROTECTION BY



- ROLLING SHUTTERS
- COLLAPSIBLE GATES
- COLLAPSIBLE SHUTTER GATES
- VENTILATED ROLLING GRILLS

Hercules

ROLLING SHUTTERS PRIVATE LTD.
11 SAKI VIHAR LAKE ROAD, BOMBAY-70
Gram: HERCUROLL Phone: 67820

Agents For Madras: M/s RAO & RAO, 33, Alwarpet Road, Madras-18.

జ్యోతి

జ్యోతి డీలర్లనియామకము

మేము ఆంధ్రప్రదేశ్‌లోని వివిధజిల్లాలలో మా జ్యోతి పంపులకు డీలర్లను నియమించుటయందు ఆసక్తి కలిగియున్నాము. మా పంపులను స్టాకుచేసి విక్రయింప నిచ్ఛగించే వారందరు మాకు వ్రాయండి

సేల్సు మేనేజర్,
జ్యోతి లిమిటెడ్,
బరోడా-3.

హేగ్‌కోర్టు తీర్పుకు వివాదం సమర్పణ: చౌకు నెహ్రూ లేఖ

సెప్టెంబర్ 7 స్థావరాలకు ముందు వెళ్ళిపోవాలని షరతు: పెకింగ్ ఆరోపణలపై ఢిల్లీ ఖండన

న్యూఢిల్లీ, జనవరి 6: భారత్-చైనా సరిహద్దు వివాదాన్ని హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించదగునని ప్రధాని శ్రీ నెహ్రూ చైనా ప్రధాని శ్రీ చౌఎన్ లైకు అధికారి పూర్వకంగా సూచించారు.

క్రిందటి పార్లమెంటు సమావేశంలో శ్రీ నెహ్రూ ఈ సూచనను చేసివున్నారు. చైనీయులు 1962 సెప్టెంబర్ ఏడవతేదీ స్థావరాలకు తిరిగి వెళ్ళనిపక్షాన అంతర్జాతీయ న్యాయస్థానం పరిష్కారానికి పంపదగునని నిశ్చయం చేసివున్నారు.

జనవరి ఒకటవతేదీన శ్రీ చౌ ఎన్ లైకు శ్రీ నెహ్రూ వ్రాసినలేఖ పాఠం యింకా విడుదల కాలేదు. గత డిసెంబర్ 31 వ తేదీన చైనా విదేశాంగశాఖ వ్రాసినలేఖకు భారత విదేశాంగశాఖ జనవరి నాల్గవతేదీన సమాధానం పంపింది. ఇందులో శ్రీ నెహ్రూ లేఖలోని కొన్ని భాగాలు ఉదహరింపబడినవి.

డిసెంబర్ 30 న శ్రీ చౌ వ్రాసినలేఖ పాఠంకాని, జనవరి ఒకటవతేదీన శ్రీ నెహ్రూ వ్రాసిన సమాధానం పాఠంకాని విడుదల చెయ్యబడలేదు.

యుద్ధ విరమణ సుస్థిరమయ్యేందుకు, ఉభయపక్షాల దృక్పథంలో సామరస్యం సాధించేందుకు శ్రీ చౌ ఎన్ లై కొత్తగా నిర్మాణాత్మకమైన ప్రతిపాదన ఒకటి చేసినట్లు చైనా విదేశాంగశాఖ లేఖ పేర్కొన్నది.

"కొత్త ప్రతిపాదన నవంబర్ 21 వ తేదీ నాటి త్రైమాత్ర ప్రతిపాదనను దాదాపు పోలివున్న"దని అభిజ్ఞవర్గాలద్వారా తెలియవచ్చింది.

ఉభయదేశాల విదేశాంగశాఖలమధ్య నడచిన ఉత్తర ప్రత్యుత్తరాలలో వాక్యసరళి, ప్రధాన మంత్రులమధ్య సాగిన జాబు జవాబులకంటె ఘాటుగా వున్నది.

భారత్ ఈ మధ్య పెద్దపెటున సాగించిన ముట్టడి ముందే అనుకొన్న స్థానుప్రకారం జరిగినట్టిదని, అది విఫలమయిందీ అంటే అందుకు కారణం చైనా బలిమిగురించి భారత్ తప్పుడు అంచనా వేసి వుండడమేనని చైనా తన లేఖలో ఆరోపించింది. శ్రీ నెహ్రూ విదేశాంగశాఖ ప్రతినిధి వేర్వేరు సందర్భాలలో చేసిన ప్రకటనలలోని భాగాలను ఆధారాలు కలిగించేరీతిలో గుదిగ్రుచ్చి, తమ వాదం నిజమని నిరూపించ యత్నించిందికూడా.

చుసుల్ ప్రాంతానికి ట్యాంకులు తెచ్చినట్లు చెయ్యబడిన విదుర్మాను తొలిసారి చైనా నిరాకరించింది.

పెకింగ్‌లోవున్న శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో మనసు మార్చింది, భారతస్వైన్యమే దురాక్రమణ జరిపిందని, శాంతియుతంగా వివాదాన్ని పరిష్కరించడానికి విముఖంగా వున్నది భారతదేశమేనని ఆమెకు దురభిప్రాయం కలిగేందుకు చైనా విదేశాంగశాఖ ఇప్పుడు పై లేఖను విడుదలచేసినట్లు అనుకొంటున్నారు.

అయితే ఆత్మమతతతో వున్న భారత ప్రభుత్వం జనవరి నాల్గవతేదీనే గట్టి సమాధానమిస్తూ అనేక సాక్ష్యాధారాలను ముందుపెట్టింది. చైనా లేఖలోని ప్రతి అక్రమ ఆరోపణకు అందులో సవివరమైన సమాధానం కలదు. గత మూడు నెలలో దోజువారీ జరిగిన సంఘటనలను భారతప్రభుత్వము వివరించి, చాలాకాలంనుంచి ప్లానువేసుకొని చైనీయులు దురాక్రమణ జరిపినట్లు స్పష్టంచేసింది.

నవంబర్ ఆరవతేదీనుంచి 18వ తేదీ వరకు చైనీయులు ఘుసుల్ ప్రాంతంలో ఏ విధంగా ఘోర దురాక్రమణ సాగించిందీ భారత విదేశాంగశాఖ తన లేఖలో విశదం చేసింది. యుద్ధ విరమణకు చైనా తనకు తానై ప్రతిపాదనలు చేసేలోగా ఘుసుల్ ప్రాంతాన్ని కబళించడం చైనా ఉద్దేశమై వుంటుందని అనుకొంటున్నారు.

కొంటంబో ప్రతిపాదనలపై చైనా వైఖరి యింకా వెల్లడి కాలేదు. భారత్ అభిప్రాయం కూడా తెలుసుకొనవలసి మధ్యవర్తులు వాటిని బైటపెట్టరని అనుకొంటున్నారు.

జనవరి నాల్గవ తేదీన చైనా ప్రభుత్వానికి భారత ప్రభుత్వం వ్రాసినలేఖలోని మరి కొన్ని ఆతిముఖ్యాంశాలివి:

"చైనా-భారత్ సరిహద్దు వివాదాన్ని సంప్రతింపులద్వారా శాంతిమార్గంలో పరిష్కరించాలని చైనా చెబుతున్న మాటలు కేవలం పైపైకి చెప్పేవేకాని ఆచరణలో లక్షణాన్యం అనడానికి డిసెంబర్ 31 వ తేదీన చైనా విదేశాంగశాఖ వ్రాసిన అవత్యాంశాల లేఖ ప్రత్యక్ష నిదర్శనం'

"భారత్ తీసుకొన్న కనీస రక్షణ చర్యలకు దుష్టలక్ష్యాలు అంటకట్టడంలోనే చైనా దృక్పథంలోని తీవ్రమైన అపోహలు వ్యక్తమౌతున్నవి.

1962 సెప్టెంబర్ ఎనిమిదవ తేదీకి ముందు ఆ తర్వాత చైనీయులు బరిసిన ఘోర దురాక్రమణబట్టి భారత్ ఆత్మరక్షణ చర్యలు ఎంత సమర్థనీయమో సువిదితం కాగలదు. వీటిని పాయుధ ముట్టడులుగా చైనా అభివర్ణించడం అవివేకం. వివరణలు, క్షమాపణలు అనవసరం. 1962 సెప్టెంబర్‌నుంచి సరిహద్దు పశ్చిమ విభాగంలోను, తూర్పు విభాగంలోను, కామెంగ్ సరిహద్దు డివిజన్‌లోను, సుబాన్‌సిరి డివిజన్‌లోను లోహిత్, వాలాంగ్ వద్ద జరిగిన సంఘటనలు చైనా పాగించిన ఘోరదురాక్రమణకు నిదర్శనాలు'

రెచ్చగొడుతున్న సరిహద్దు (చైనీస్) సైనికులను అదుపులో వుంచవలసిందని, చైనా ప్రాంతానికి వారిని తిప్పి వంపవలసిందని చైనా ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం పదే పదే కోరడం, మరీ హెచ్చుగా రక్షణచర్యలను తీసుకొనక పోవడం చైనాకు కష్టం కలిగించజాలవు.

గత మూడునెలలుగా జరిగిన సంఘటనలపై పాలనను సమితి స్వీకరించాలనే సూచన ఆచరణయోగ్యంగావున్నట్టు తాము భావించటంలేదని దీనికన్నా కామన్వెల్త్ రాజ్యమొకటి కాశ్మీరు పాలనను స్వీకరించటం బాగుంటుందని వారన్నారు.

కమ్యూనిస్టుచైనాతో తాము ఎటువంటి సైనిక వప్పందాలను చేసుకోవటానికి ఉద్దేశించటంలేదని, పెకింగ్‌కు వెళ్లాలనికూడా అనుకోవటంలేదని వారు చెల్పారు.

సమీప భవిష్యత్తులో పాకిస్థాన్ తటస్థ రాజ్యంతో చేరే అవకాశం ఉన్నట్టు తాము భావించటంలేదని వారు చెల్పారు.

చైనాదాడితో భారత్‌కు పాశ్చాత్యదేశాల నుండి ఆయుధసహాయం లభించటంతో పాకిస్థాన్ ప్రజలు భయపడుతున్నారని మిత్ర రాజ్యాలు, ఒకే సైనికకూటమికి చెందిన రాజ్యాలు అమెరికా, బ్రిటన్‌దేశాలు తమలో ఈ విషయమై సంప్రతించనేలేదని మిత్ర రాజ్యాల విదేశాంగ విధానాన్ని ఖండించే హక్కు తమకున్నదనటం లేదుకాని ఇటువంటి క్లిష్ట తరుణంలో తాము ఏం చేయనున్నదీ అమెరికా, బ్రిటన్ తనకు చెప్పాలని పాకిస్థాన్ ఆశిస్తుందని శ్రీ ఆయూబ్‌ఖాన్ చెప్పారు.

భారత సంఘటనలవల్ల పాకిస్థాన్ విదేశాంగ విధానంలో ప్రాతిపదికమైన మార్పు లేవీ రాలేదని చైనాతో సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోవటమనేది తమ విదేశాంగ విధానంలోని ఒకభాగమని, ఇరుగుపొరుగు రాజ్యాలతో స్నేహసంబంధాలను కలిగివుండాలని తమ సర్వసాధారణ వాంఛకు సంబంధించినదని వారు చెల్పారు.

పాకిస్థాన్ సెంటో, సీటో కూటములనుండి వైదొలగే అవకాశం ఉన్నదా అనేప్రశ్నకు వారు సూటిగా సమాధాన మివ్వకుండా పాకిస్థాన్‌యావత్తు భద్రతకు వాస్తవికంగా ఇని ఎంతమట్టుకు ప్రయోజనకరంగా ఉంటాయని ప్రజలు సంచేహపడుతున్నారని చెప్పారు.

చైనా-భారత్ వివాదంలో రష్యాపాత్రను గురించి ప్రస్తావిస్తూ వారు భారత్, చైనా మధ్య తిరిగి యుద్ధం తలెత్తాలని రష్యా కోరుకుంటున్నదని తాము భావించటంలేదని రష్యా భారత్‌ను సమర్థించటం సాగిస్తుందని తనకు చైనాపై ఉన్న పలుకుబడితో చైనాను భారత్‌కు అనుకూలంగా మార్చటానికి తన కృషిని కొనసాగిస్తుందని తాము భావిస్తున్నామని శ్రీ ఆయూబ్‌ఖాన్ చెల్పారు.

పాకిస్థాన్‌తో స్నేహం అవసరమని నెహ్రూ గుర్తిస్తే కాశ్మీర్ పరిష్కారం

టెలివిజన్ గోష్ఠిలో ఆయూబ్ వెల్లడి: చైనాతో తాము ఎట్టి ఒప్పందాలకు దిగమని వివరణ

న్యూయార్కు, జనవరి 6:

కాశ్మీరు సమస్యకు పరిష్కారం కుదరగలదని తాము నమ్ముతున్నామని పాకిస్థాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ ముందుగా తయారుచేయబడిన టెలివిజన్ గోష్ఠిలో వెల్లడి చేశారు.

భారతప్రధాని శ్రీ నెహ్రూ అధికారంలో వున్నంతవరకు కాశ్మీరు సమస్యకు పరిష్కారం సాధ్యమవుతుందని భావిస్తున్నారా అన్నప్రశ్నకు సమాధానమిస్తూ వారు నేను ఈవిషయంలో ఆత్యధిక ఆశాభావాన్ని పెట్టుకోటంలేదు. అలాగని నిరాశాగానూ లేను. శ్రీ నెహ్రూ నిజాన్ని చూడగల్గితే భాంత్‌కు భారత భవితవ్యానికి పాకిస్థాన్‌తో స్నేహం అత్యంతావశ్యకమనే విషయాన్ని గుర్తిస్తే ఈ సమస్యకు పరిష్కారం కుదరగలదని నేను భావిస్తున్నాను' అని తెల్పారు.

ఒక వప్పందం కుదిరేంతవరకు కాశ్మీర్ పరిష్కారం తప్పదు అంచనాలువేసింది భారత్ కాదు; చైనాయే.

భారత్ చూపిన క్షమ, సహనాలను బలహీనతగా చైనా భావించింది. చైనాయే పెద్దపెట్టున ముట్టడులు జరిపి లొంగదీసుకోడానికి ప్రయత్నించింది.

ప్లాను ప్రకారం సాగించిన ఈ ఘోర దురాక్రమణను శాంతి ప్రయత్నాలన్నీ తెగనాడేసరికి చైనా ప్రభుత్వం హటాహటిగా తనకుతానై యుద్ధ విరమణ ప్రతిపాదనలు, సైన్యోపసంహరణ ప్రతిపాదనలు చేసనది. శాంతిక్యాంపెయిన్ బురఖాతో ప్రపంచాన్ని బుట్టలో వేసుకొని, తమ సైనిక అదేశాలకు భారత్ లొంగిపోయేటట్లు చెయ్యగలమని చైనా కలలు గన్నది.

చైనా నిజంగా చర్చల ద్వారా శాంతియుతంగా సరిహద్దు వివాదాన్ని పరిష్కరించ అభిలషిస్తే 1962 సెప్టెంబర్ ఎనిమిదవ పూర్వపు స్థావరాలకు తరలిపోవాలనే భారత ప్రతిపాదనకు ఎందుకు అంగీకరించడం లేదు? 1959 నుంచి చైనాదళాలు భారత భూభాగంపై దురాక్రమణ సాగిస్తూవున్నవి. 1962 సెప్టెంబర్ ఎనిమిదవతేదీనుంచి మూక ఉమ్మడిముట్టడులు సాగించి 26,000 చతురపు కిలోమీటర్ల భారతభూమిని కబళించింది. ఇంతటి దుష్కృత్యాలు సాగించి శాంతి ప్రతిపాదనల మునుగుతో తమ షరతులకు భారత్ దాసోహమనేటట్లు చెయ్య యత్నిస్తోంది. చైనా దుర్లక్ష్యాలను చవిచూసిన భారత్ ఆత్మరక్షణకు తీసుకొంటున్న చర్యలు గురించి చైనా కలతచెందుతున్నదంటే చైనాకు యింకా దురాక్రమణ ఉద్దేశాలు వున్నవనేకదా అర్థం!

1963 జనవరి ఒకటవ తేదీన భారత ప్రధాని శ్రీ నెహ్రూ వ్రాసినలేఖలో సరిహద్దు వివాద శాంతియుత పరిష్కారాన్ని భారత్ అభిలషిస్తున్నట్లు పునరుద్ఘాటించారు. 1962 సెప్టెంబర్ ఎనిమిదవ తేదీనుంచి పాగించిన దురాక్రమణను ఉపసంహరించుకొంటే చర్చలకు సిద్ధమని సువిదితం చేశారు కూడా.

"హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం నిష్పాక్షికసంస్థ కాబట్టి దానికి చైనా-భారత్ సరిహద్దు వివాదాన్ని నివేదించదగునని పార్లమెంటులో చేసిన సూచననే పెకింగ్‌కు శ్రీ నెహ్రూ అందజేశారు. ఇందుకు చైనా ప్రభుత్వం సుముఖత వ్యక్తం చెయ్యగలదని, వివాద శాంతియుత పరిష్కారాన్ని నిజంగా అభిలషిస్తున్నామని తద్వారా ఋజువు పరచగలదని ఆశిస్తున్నాను.

చైనా పైతుదియుద్ధంలో భారత్‌కే విజయం

రక్షణమంత్రి విశ్వాసం: అంగబల అర్థబలాలతోపాటు గుండెబలం అవసరం

న్యూఢిల్లీ, జనవరి 6:

"చివరి యుద్ధంలో ఎవరు గెలుస్తారో, విజయం వారిది" అని రక్షణమంత్రి శ్రీ చవన్ నేడు ఇక్కడ ఢిల్లీ జైన్ సమాజం అధ్వర్యంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

యుద్ధంలో ముందు కొన్ని అపజయాలు కల్గినా అవి పాటింపులోకి రావని చెప్పారు.

భారతదేశం అన్ని దేశాలతోను మైత్రిని కోరుతున్నదని, అదే సర్వభారత విధానాలకు ఆధార సిద్ధాంతం అనిగూడా ఆయన విశదం చేశారు.

ఢిల్లీప్రదేశ్ జైన్ సమాజంవారు రక్షణ నిధికిగాను రు 51111 లు, 6 నవరనులు, 2 గాజులు, 6 ఉంగరాలు విరాళంగా ఇచ్చారు.

శ్రీ చవన్ తమ ప్రసంగంలో యుద్ధకృషికి అంగబలము, అర్థబలము అవసరమని, కాని అంతకంటేగూడా గుండెబలం కావాలిసి అన్నారు. ఏజాతి గుండెబలం దిటువుగా వుంటుందో, ఆజాతికి అపజయం లేదని, ఇతర దేశాల దృష్టిదోషం అదేశానికి తగలదనిగూడా ఆయన చెప్పారు.

భారత్‌నుంచి చైనా దండయాత్రావరుణ త్రోలివేయగల హృదయ స్థయిర్యభారంత ప్రజలకు వున్నదని, మనలక్ష్యం సిద్ధించేవరకు అది అట్లా భద్రంగా వుండగలదనే తాను అనుకుంటున్నానని ఆయన చెప్పారు.

ప్రమాదంతో సహజీవనం

విన్న పత్రికా రచయితల సంఘం చేసిన సన్మానసభలో మాట్లాడుతూ శ్రీ చవన్ దేశంలో ప్రస్తుతం ప్రవర్తిల్లుతున్న పరిస్థితిలో ప్రమాదం సహజంగా ఇమిడి వున్నదని, ఇట్టి ప్రమాదంలో బ్రతకడాన్ని దేశం అలవరుచుకోవాలని రక్షణమంత్రి ఉద్బోధించారు. "యుద్ధ విరమణ మంచిదే. కాని మన హృదయాలలోని యుద్ధాన్ని విరమించడం మాత్రం అసాధ్యం" అన్నారు.

చైనా అంతర్జాతీయ విధానాల పట్ల ఐరోపాలో తీవ్రవైముఖ్యం

డాంగే వెల్లడి: ఐరోపా కమ్యూనిస్టులతో తెగతెంపులకు చైనా సంసిద్ధత

బొంబాయి, జనవరి 5: చైనా కమ్యూనిస్టుల అంతర్జాతీయ విధానం సవ్యమైంది కాదని, వారు అందులో సరియైన మార్గంలో నడవడంలేదని అంతా అనుకుంటున్నట్లు ఐరోపాలోని కమ్యూనిస్టుదేశాలలోను, ఇతర ఐరోపా రాజ్యాలలోను పర్యటించి వచ్చిన భారత కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఏ. డాంగే నేడు ఇచ్చట వివరించారు.

"రెడ్‌ఫ్లాగ్" సిద్ధాంతం

అయితే చైనా కమ్యూనిస్టులు మాత్రం అట్లా భావించడంలేదు. "రెడ్‌ఫ్లాగ్" అనే చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం పత్రిక తన అంతర్జాతీయ విధానాన్ని సమర్థించుకుంటూ, రష్యా, రష్యాను బలపరుస్తున్న ఇతరకమ్యూనిస్టు రాజ్యాలు తమవిధానాన్ని మార్చుకోని పక్షంలో ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు తప్పవని హెచ్చరిస్తూ ఒక సంపాదకీయాన్ని వ్రాసింది. నవ చైనా వార్తాసంస్థ ఆ సంపాదకీయాన్ని ప్రచురించింది.

ఈ సంపాదకీయంలో "రెడ్‌ఫ్లాగ్" అదు వాతవ సిద్ధాంతవిద్రోహులను తీవ్రంగా విమర్శించింది. 'వీరివల్ల కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు వస్తున్నాయి" అని వ్రాసింది.

"అధునాతన సిద్ధాంత విద్రోహులు థెవిన్ సిద్ధాంతాలకు తప్ప అర్థాలు చెబుతున్నారు. వాటిని కల్తీచేసి వేస్తున్నారు. పూర్వం ఎప్పుడూ జరగనంతగా ఈ విద్రోహం ఇప్పుడు కొనసాగుతున్నది. చైనాను విమర్శిస్తున్న వాళ్ళంతా సిద్ధాంత విద్రోహులే. వాళ్లు వెనిజంకు దూరమైపోతున్నారు. సామ్రాజ్యవాదం భట్టుంక్రింద మారుతున్నారు." అని గూడా ఈ పత్రిక వ్రాసింది.

మావోసే టుంగ్ సామ్రాజ్య వాదులను కాగితంపులులుగా చిత్రించిన పద్ధతిని విమర్శించినవారినిగూడా ఈ పత్రిక విమర్శించింది.

ఈ పరిస్థితిలో డాంగే ఈ ప్రకటన వెలువడింది. శ్రీ డాంగే ఈ మధ్య రష్యా, బ్రిటన్, ఇటలీ, చెకొస్లావేకియా మొదలైన దేశాలు తిరిగి ఇప్పుడు దేశం చేరుకున్నారు. బొంబాయిలో విమానం దిగగానే ఆయన డా॥ జడ్. ఏ. అహ్మద్, శ్రీ ఎం. ఎస్. గోవిందన్ నాయర్, శ్రీ ఎం. ఫరూకీ, శ్రీ కె. జి. శ్రీ వాత్సవా స్వాగతం ఇచ్చారు. విమానాశ్రయంలో మాట్లాడుతూ భారత-చైనా తగాదా శాంతియుతంగా పరిష్కారం అయ్యే అవకాశాలు అధికంగా కన్పిస్తూన్నాయని అన్నారు. తాను వెళ్లిన ప్రతిదేశంలోను ఈ సమస్య వెంటనే పరిష్కారం కావాలని అంతా కోరుకుంటున్నారని చెప్పారు.

జనవరి 12 న శ్రీ డాంగే కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గానికి తమ పర్యటన ఫలితాంశములకు వివేదిస్తారు.

ప్రిసిడెంట్ & పగోడా తయారికలు
పెటిబుల్ హేరాయిల్, స్నో, టాల్కమ్ పౌడర్, పర్‌ఫ్యూమ్ క్యాప్సూల్ & పరిమళ ద్రవ్యములు.
బహుమానము

ఉచితము

పిలు కానే ఒక్కొక్క ప్రిసిడెంట్ & పగోడా తయారికలతో ఒక్కొక్క అందమైన 1963 అడ్వెల్ వంచర్డము లతో కూడిన క్యాలండర్ బహుమానముగా ఇవ్వబడును. 10 రకములైన సుందరమైన క్యాలండర్లు కలవు. దానిలో మీకు ఇష్టమైతే ఏ క్యాలండరైనను ఎన్నుకొనవచ్చును

శ్రీ రఫీక్ ట్రేడింగ్ కంపెని మద్రాసు-1.

PP-RTC

తుంపిరి తిరగనీయకుండా బాధించే పొడి

దగ్గుకు

త్వరితమైన, నిశ్చయమైన గృహస్థ వైద్యానికి

Alembic టెకోడిన్
టెర్వ్ వసాంతా

GTV-733B

టెండరు నోటీసు

చిలకలూరిపేట పంచాయతీ

గుంటూరుజిల్లా, చిలకలూరిపేట పంచాయితీకి సంబంధించిన యీ దిగువపనులకు మరియు సన్నయిలకుగాను సీలువేసిన టెండర్లు తి 17-1-1963 తేదీ గురువారం సా॥ 4 గంటలవరకు పంచాయితీ ఆఫీసులో యీ దిగువ సంతకము చేసినవారిచేగాని వారి అనుమతి పొందబడిన వారిచేగాని తీసికొనబడును. అట్లురాబడిన టెండర్లు అదేరోజున సా॥ 4-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. తదితర విషయములు పంచాయితీ ఆఫీసు పనిచేయు కాలములో ఏరోజునైనను తెలిసికొనవచ్చును.

క్ర. సం.	పనివివరము	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు మొత్తం
		రు.	రు.
1.	4-వ వార్డులో పి. నాగభూషణంగారి ఇంటివద్ద క్రొత్తబావి త్రవ్వుట	4,990/-	250/-
2.	దొమ్మరపాలెంలో క్రొత్తబావి కట్టుట	1,950/-	100/-
3.	బోసురోడ్డు సత్రంవద్ద బావికట్టుట	2,000/-	100/-
4.	1962-63 సంవత్సరమునకు యీ పంచాయితీ మీనియల్ ఇన్‌ఫీరియర్ సిబ్బందికి దుస్తులు సన్లయిచేయుటకు (1) బెన్నికాకిమ్యూటీ (షర్టింగు) (2) బెన్నికాకి (డీల్డు (నిక్కరు) గుడ్డ (4) 40 నెం. రంగుచీరెలు, జాకెట్టుగుడ్డ సన్లయిచేయుట—		30/-
5.	ఆడ, మగవారికి పొదరక్షలు సన్లయిచేయుట		5/-

చిలకలూరిపేట, 29-12-62.

(సం) వి. వి. రామరాజు,
కార్యనిర్వాహకాధికారి.

టెండరు నోటీసు నెం. 14

సింథటిక్ డ్రగ్స్‌ప్రాజెక్టు, కూకట్‌పల్లి, నవత్‌నగర్, హైదరాబాద్ నకు యీ క్రింద వివరించిన పనులు చేయుటకై రాష్ట్రపబ్లిక్‌వర్క్సు డిపార్ట్‌మెంటు, రైల్వేలు, సెంట్రల్ పబ్లిక్‌వర్క్సు డిపార్ట్‌మెంట్ల యందు రిజిస్టరైన I వ తరగతి కంట్రాక్టర్ల నుండియు మరియు ప్రతిభగల పరములనుండియు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	పని పేరు	కంట్రాక్టు సుమారు మొత్తం	చెల్లించవలసిన ఎర్నెస్టు సొమ్ము	సేల్స్‌టాక్సుతో పనిపూర్తి లోపం/ఎం. ఒ. కావలసిన గా చెల్లించవలసిన కాలము టెండర్ సెట్టువెం
		రు.	రు.	రు.
1	హైదరాబాద్, కూకట్‌పల్లి యందలి ఎస్. డి. పి. టవున్‌షిప్ ఏరియాలో రోడ్ల నిర్మాణము (సోలింగ్, మెటలింగ్, మరియు నల్లకప్పు వేయుట)	2,53,000	6,325	11-22 12 నెలలు
2.	కూకట్‌పల్లి టవున్‌షిప్ యేరియాలో డ్రగ్స్‌యొక్క స్ట్రీట్స్ కన్‌స్ట్రక్షన్ రిమాడల్ చేయుట	4,15,500	10,390	25-50 15 నెలలు

టెండరు ఫారములు 31-1-1963 సా॥ 3-30 గంటలవరకు అందుకొనబడును.

2. టెండర్లను ఈక్రింది సంతకముదారునిచే 31-1-1963 తేది సా॥ 4 గం.లకు తెరువబడును.

3. షెడ్యూల్సు, స్పెసిఫికేషను వగైరాలతోనున్న టెండరు ఫారముల సెట్లు, 1963 జనవరి 16-వ తేదీనుండి 1963 జనవరి 28-వ తేదీవరకు ఉ॥ 10 గం.లమొదలు సా॥ 3-30 గంటలవరకు ఆఫీసుపనిచేయు దినములలో విక్రయింపబడును. టెండరు డాక్యుమెంట్లకై చెల్లించిన విలువ తిరుగబడదు.

4. తమ ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలుపర్చినవారుమాత్రమే ఈ పనికి టెండర్లు పెట్టుటకు అర్హులు.

5. ఎం.డి. ఎస్. ఎస్. మరియు మద్రాస్ హైవేస్ మామ్యువల్ ప్రకారము పనులు జరుపవలెను.

6. పనియిచ్చిన 8 దినములలోగా ప్రాజెక్టు అధికార్లు పూర్తిచేసిన అగ్రిమెంటు బాండుమీద సంతకముచేసి, విజయముపొందిన కంట్రాక్టరు అగ్రిమెంటు చేసికొనవలెను.

7. ఎర్నెస్టుసొమ్ము, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌లో "ఇండియన్ డ్రగ్స్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్" ఖాతాకు చెల్లించవలెను. పై పేరున బ్యాంక్‌డ్రాఫ్ట్ ద్వారా హైదరాబాదులోని యే షెడ్యూల్డు బ్యాంకుమీద డ్రాఫ్ట్‌పంపినా అంగీకరింపబడును. కాని చెక్కులు తీసికొనబడవు.

8. కంట్రాక్టరులు తాము రాష్ట్ర పి. డబ్ల్యు. డి., రైల్వేలు వగైరాలయందు రిజిస్టరైన వివరములు, టెండరు ఫారములు పొందుటకుముందుగా చూపవలసియున్నచో చూపుటకు సిద్ధముగా నుండవలెను.

9. ఇతర ప్రాంతములనుండి టెండరు డాకుమెంట్లు తెప్పించుకొనగోరు కంట్రాక్టరులు, తగినవ్యవధి ఉండేట్లుగా దరఖాస్తుచేస్తూ, టెండరు ఖరీదుచెల్లించిన ఎం. ఒ. రసీదు కూడా జతపర్చవలెను. పోస్టులు ఆలస్యములను యీ అర్హనైజేషన్ యేమాత్రము జవాబుదారి వహించదు.

"గాంధిభవన్,"
హైదరాబాద్ ఏ.పి.,
28-12 62.

ఫార్ ఇండియన్ డ్రగ్స్ & ఫార్మస్యూటికల్స్ లిమి
(టి. వీరనాథ్‌రాయ్)
సింథటిక్ ప్రాజెక్టు ఇంజనీర్.

ఓరియంటల్ ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెని లిమిటెడ్

అత్యవసర జోక్యముల భీమా పథకముల అమలుకు ఏర్పాట్లు

అత్యవసర జోక్యముల (సామగ్రి) భీమా పథకమును, అత్యవసర జోక్యముల (కార్ఖానాల) భీమా పథకమును, 1962 డిశంబరు 28 వ తేదీనాటి రెండు ప్రకటనలకు అనుగుణంగా అమలు జరుపుటకు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఓరియంటల్ ఫైర్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెని నియమించబడెను. ఈ పథకాల క్రింద పట్టాలు తీసుకోవలసినవారికి, తీసుకోదలచినవారికి సహాయకరముగా వుండేందుకుగాను యీ పథకాల వివరాలను కేంద్ర ప్రభుత్వమువారు వేరుగా ప్రకటించిరి. ఆ యా చట్టములలోను లేదా పథకములలోను నిర్ణయించిన అపరాధములను తప్పించుకొనుటకు వీలుగా, 1963 మార్చి 31 వ తేదీలో అంతమయ్యే త్రైమాసికమునకు భీమా పట్టాలు 1963 జనవరి 31 వ తేదీలోగా తీసుకొనవలెను.

ఈ సందర్భములో అన్ని సహాయ సహకారాలకు క్రింద తనుపరచిన మా కార్యాలయములలో ఎక్కడైనా సంప్రదించండి. ఓరియంటల్ ఫైర్ & జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీవారి క్రమబద్ధమైన కార్యాలయములు లేని చోట్ల, ఈ పథకములను అమలు పరచుటలో సహాయపడుటకు జీవిత భీమా కార్పొరేషను వారి కార్యాలయములతో ఏర్పాట్లు చేయబడినవి. జీవిత భీమా కార్పొరేషను వారి అష్ట కార్యాలయాల చిరునామాలు కూడా క్రింద యివ్వబడినవి.

దక్షిణ రీజనల్ ఆఫీసు:
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్, IV ఫ్లోర్, పోస్టుబాక్సు నెం. 1877, ఎన్‌ప్లనేడ్, మద్రాసు.
(ఫోన్: 22675, 22676, 22677 & 22678)

ఆఫీస్ ఆఫ్ ది ఓరియంటల్ ఫైర్ & జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.
అనంతపూర్: కమలానగర్ (ఫోన్: 100). బళ్ళారి: లక్ష్మి నివాస్, 8/16, రాఘవాచారి రోడ్. గుంటూరు: 28-1-32, స్టేట్ బ్యాంక్ రోడ్ (ఫోన్: 491). హైదరాబాద్: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, బ్యాంక్‌స్ట్రీట్, పి.బి.నెం. 11 (ఫోన్: 5674) విశాఖపట్టణము: 26-15-195, ఎ. బి. ట్రెస్, మెయిన్

గంటల పంచాంగం

శ్రీ శుభకృతు సం॥ పౌష శు॥ త్రయోదశి 1963 సం॥ జనవరి 8 మంగళవారం మం॥ త్రయోదశి ఉ॥ 7 8; చతుర్థశి తె॥ 5-40; మృగశిర సా॥ 7-12; వర్జం రా॥ 3-23 ల 4-57 మ॥ శు॥ పూర్ణిమ జనవరి 9 బుధవారం బు॥ పూర్ణిమ రె॥ 4-38; ఆరు॥ సా॥ 6-36; వర్జ్యం రె॥ 6-32 ల

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యుత్రియము తన మనంబునకు దా
పొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృతుసం॥ పౌష శు॥ త్రయోదశి
మంగళవారం

చైనా దుశ్చర్యకు కారణాలు

సరిహద్దు వివాదాన్ని సంప్రదింపుల ద్వారా తేల్చుకోకుండా పచ్చి దురాక్రమణకు పాల్పడి భారతదేశంపై చైనా ఎందుకు దండయాత్ర చేసింది? ఈ ప్రశ్నకు అనేకులు, అనేక రకాల కారణాలు చెబుతున్నారు. వీరిలో ఏఒక్కరూ చైనా పాలకుల ఉద్దేశ్యాలను స్పష్టంగా ఎరిగినట్లు కనబడ్డం లేదు. కమ్యూనిస్టు చైనా మనస్తత్వాన్ని, చైనాలోగల ప్రస్తుత పరిస్థితులనుబట్టి తమకు తోచిన ఊహాచేసి చెబుతున్న కారణాలే గనుక చైనా దండయాత్ర కేవలం ఇందువల్లనే జరిగిందని మనం అనుకోలేం. చైనా వెల్లివంగతి సందర్భాలు మాట్లాడి వచ్చిన మా ల్కం మాగ్డొనాల్డ్‌కు కూడా అసలు విషయం బోధపడక భారతదేశం ముందు దెబ్బతిస్తుందనే భయం వల్లనే చైనా ఈదాడి చేసిందని చెప్పారంటే, చైనానాయకుల మనస్సు ఎంత దుర్గ్రాహ్యంగా ఉన్నదీ గ్రహించవచ్చు. ఇప్పుడు మన ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ కూడా చైనా దండయాత్రకు కొన్ని కారణాలు చెప్పారు. అవి (1) ఇప్పుడుగాని, ఇక ముందుగాని ఆసియాలో తనకు పాటి రాగలదేశం మరోటి లేకుండా చేసి, ఆసియా రాజ్యాలన్నీ తనకు దాసోహ మనేట్లు చేయాలని చైనా ఈ దుశ్చర్యకు తలపడింది. (2) కమ్యూనిజం ద్వారాగాక ప్రజాస్వామ్య పద్ధతులలో భారతదేశం శీఘ్రపురోభివృద్ధి సాధిస్తుండటం చైనాకు గిట్టలేదు. (3) భారతదేశం తటస్థవిధానం చాటున పాశ్చాత్య రాజ్యాలనే నిజంగా అనుసరిస్తుందని బూజుపు పర్చడం కోసం చైనా ఈదాడి చేసింది. (4) తటస్థ రాజ్యాలకు రష్యా సహాయపడటం ఇష్టంలేదు గనుక, విధిగా రష్యా చైనాను బలపరచవలసి వచ్చే పరిస్థితులను నిష్టించడడానికి చైనా ఈదాడిచేసింది. (5) దండయాత్ర చేసినట్లయితే, భారత కమ్యూనిస్టుపార్టీ తనకు సహాయపడుతుందని, తనపని తేలికఅవుతుందని చైనా భ్రమపడింది. చైనాతో చిరకాల సాన్నిహిత్యం ఉండి చైనా నాయకుల మనోభావాలు ఎరుగుననుకున్న ప్రధానమంత్రిచెప్పిన ఈ కారణాలలో కొత్తదనమేమీ లేదు. ఇవికూడా ఇతరులు చెప్పిన కారణాల ఛక్కీలోనే ఉన్నవి.

ఆసియాలో చిన్నరాజ్యాలకు భారతదేశం అండగానిలచి తన ప్రాబల్యం విస్తరించకుండా నిలువరిస్తుందని చైనా అనుకొని ఉండదు; ఒకవేళ తనంటే బెదురులేని ఆసియా రాజ్యాలేవైనా ఇంకా ఉంటే, ఆసియాలో అమెరికాబలాన్ని దెబ్బతీయనిదే అని లొంగవన్న సంగతి చైనాకు తెలుసు. ఇక రష్యా సహాయంపై చైనా ఏదో ఆశపెట్టుకుని ఈపనికి దిగిందని కూడా అనుకొనేవీలులేదు. రష్యా తనకు సహాయపడినా పడకపోయినా భారతదేశానికి మాత్రం మద్దతు ఇవ్వదని చైనాకు గట్టినమ్మకం ఉంది. ఇంతవరకు ఆ నమ్మకానికి భిన్నంగా జరిగిందేమీ లేదు.

ఇలా చెప్పుకునే కారణాలలో ఎంతనిజం ఉన్నా లేకపోయినా ఇక్కడ చైనా ప్రస్తుతలక్ష్యం మాత్రం భారత భూభాగాలను స్వాహా చేయాలనే; వీలైనంత వరకూ. దొంగచాటుగా ఆపని చేసింది ఇక వీలుకానందున బరితెగింది. ఈ దురాక్రమణ సమరంలో, భారత స్వాతంత్ర్యాన్ని పూర్తిగా హరించి వేసే ఉద్దేశ్యం కూడా ఇమిడి ఉంది. కనుక మిగతా ఆసియా దేశాలసంగతి, చైనా సుదూర లక్ష్యాలసంగతిఅటుంచి, ముందు మన ప్రాదేశిక సుస్థిరతకు, కష్టార్జితమైన మన స్వాతంత్ర్యానికి దాపురించిన ఈ ఘోరవిపత్తును ఎలా ఎదుర్కొనడ మన్న దే మనమిప్పుడు ఆలోచించాలి.

ఈ యుద్ధం కనీసం ఐదేళ్ళ వరకైనా సాగవచ్చని మన ప్రధానమంత్రి అంటున్నారు. ఇంతటి దీర్ఘపోరాటానికి మనం ఎంతవరకు తగిన ఏర్పాటు చేయగలుతున్నాం అన్నదే ప్రశ్న. చైనా దండయాత్రవల్ల దేశంలో బ్రహ్మాండమైన ఉత్సాహం, సమైక్యత కానవచ్చినా వాటిని దేశరక్షణకు సక్రమంగా వినియోగించుకోగల పని బాగా ప్రారంభమవలేదు. యుద్ధవిరమణవల్ల ప్రాలుమాలిక తగదని నాయకులు చెబుతున్నా, యుద్ధం మళ్ళీ రాకపోవచ్చనే అపనమ్మకం అక్కడక్కడా కన్పిస్తోంది. ఇక యుద్ధానికి అవసరమైనట్లు ఉత్పత్తి కార్యక్రమాలు కూడా సద్యోఫలితాలిచ్చేట్లుగా కూపొందలేదు. వ్యవసాయ, పారిశ్రామిక పథకాలుమాత్రం కొంతతాపీగా ఆలోచిస్తున్నట్లు స్ఫురిస్తున్నది. ఇక సైన్యానికి కావలసిన ఆయుధ సామాగ్రి విషయం కూడా అంతంత మాత్రంగానే ఉంది. చైదాడి సాగిస్తున్న కాలంలో అమెరికా బ్రిటన్ మొదలైన దేశాలనుండి హుటాహుటిగా కొంతసామాగ్రి అందింది. ఇంతలో యుద్ధం ఆగడంతో ఆయుధాల రవాణా హడావిడికూడా కొంత తగ్గిపోయింది.

ఇవన్నీ చూస్తే కొలంబో రాజ్యాల ప్రయత్నం సఫలంగాక మళ్లీ చైనా దండయాత్ర ప్రారంభించి నట్లయితే, మనం ఎంతవరకునిలద్రొక్కుకోగలమో చూసుకోవాలి. ఒకవైపు టిబెట్‌లో చైనా పెద్దఎత్తున సైన్యాలను కేంద్రీకరిస్తోందని ప్రధాన మంత్రి వంటి ప్రముఖులే చెబుతున్నా, అంతపెద్ద ఎత్తున వచ్చి పడే శత్రుసైన్యాలను ప్రతిఘటించడానికిమన వైపున జరుగుతున్న సన్నాహాలేమో తెలియదు. దురాక్రమణను ఉపేక్షించం. అవమానాన్ని సహించం; గౌరవప్రదమైన శాంతి అయితేనేసమ్మతిస్తాం అంటూ ఉద్బోధలు చేయడంతో సరిపోదు. దురాక్రమణను త్రిప్పికొట్టాలన్నా, గౌరవప్రదమైన శాంతిసాధించాలన్నా బలం అవసరం. ఆ బలాన్ని సాధ్యమైనంత శీఘ్రంగా పెంపొందించుకోవడంపైనే దృష్టి పూర్తిగా లగ్నం కావాలి.

డాక్టర్ మూల్పూరి రంగయ్య మృతి

ప్రముఖకాంగ్రెస్ వాది: దేశభక్తుడు

ఏలూరు, జనవరి 7: పశ్చిమగోదావరి జిల్లాలో ప్రముఖకాంగ్రెసువాది డాక్టర్ మూల్పూరి రంగయ్య నిన్న మధ్యాహ్నం 66 వ ఏట స్వర్గస్తులైనారు:

డాక్టర్ రంగయ్య 1930, 1932, 1942 జాతీయోద్యమ సత్యాగ్రహములలో పాల్గొని, జైలుకువెళ్ళి కాంగ్రెసుకు, దేశానికి విధిపూర్వకంగా సేవచేశారు. డాక్టర్ రంగయ్య జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగను, ప్రదేశ్ కాంగ్రెసు, అఖిలభారత కాంగ్రెసుసభ్యులుగను, జిల్లాబోర్డు అధ్యక్షులుగను, శాసనసభా సభ్యులుగను ఎనిసేశారు. చనిపోయే నాటికి వారు రాష్ట్ర రోడ్డురవాణా సంఘం సభ్యులుగను సెయింట్‌థెరిసా స్త్రీల కళాశాల పాలకవర్గము సభ్యులుగను వుంటున్నారు.

వారి భార్య శ్రీమతి చుక్కమ్మగారుకూడా కాంగ్రెసు వుద్యమాలలో పాల్గొని శిక్షలు అనుభవించారు. అవసానదశలో పనిచేస్తున్న ఏకైక కుమారుడు వారెంతనే వున్నారు.

డాక్టర్ రంగయ్యకు జనవరి 1 వ తేదీన మెదడులో రక్తనాళము పగిలి స్పృహతప్పిపోయింది. అయిదురోజులు ఆస్పత్రిలో చికిత్స జరిగినా ఫలితము లేకపోయింది. రిజర్వు పోలీసు బాందుతో వందలాది కాంగ్రెసువాదులు, తదితర పురప్రముఖులు నెంటరాగా డాక్టర్ రంగయ్య శవాన్ని పట్టణములో ఊరేగించారు.

జనగాం ఎం.ఎల్.ఏ. ఎన్నిక రద్దు

ట్రిబ్యునల్ తీర్పు

వరంగల్లు, జనవరి 5: జనగాం రిజర్వు నియోజక వర్గంనుంచి శ్రీ గోకా రామలింగం (కాంగ్రెసు) ఎన్నిక చెల్లదని కొట్టివేస్తూ శ్రీ కె. రాఘవులు (కమ్యూనిస్టు) ఎన్నికైనట్టు ప్రకటిస్తూ ఎలక్షన్ ట్రిబ్యునల్ (జిల్లా జడ్జి శ్రీ సి. మురహరిరావు) తీర్పుచెప్పారు. గత ఎన్నికలలో శ్రీ రామలింగం వదకొండు ఓట్లు మెజారిటీతో ఎన్నికైనట్టు ప్రకటన జరిగింది. కాని ఎన్నికల ట్రిబ్యునల్ వారు తిరిగి ఓట్లను లెక్కింపజేసి, శ్రీ రాఘవులుకు 16,378 ఓట్లు, ఆయన ప్రత్యర్థి శ్రీ రామలింగంకు 16,307 ఓట్లు వచ్చినట్లు తెలుసుకొని, 71 ఓట్ల మెజారిటీతో శ్రీ రాఘవులు గెలిచినట్టు ప్రకటించారు. శ్రీ రాఘవులు పెట్టుకున్న ఎన్నికల అర్జీ మీద మొత్తం ఓట్లను ట్రిబ్యునల్‌వారు తిరిగి లెక్కింపు చేయించారు. దీనిని శ్రీ రామలింగం హైకోర్టులో సవాల్‌చేయగా వారు ట్రిబ్యునల్ న్యాయాన్ని శాయపరచారు. ఆర్. డి. ఓ. చేత ఓట్లు తిరిగి లెక్కించడాన్ని కూడా శ్రీ రామలింగం సవాలుచేశారు. అప్పుడు ట్రిబ్యునల్ స్వయంగా ఓట్లు లెక్కింపజేసి ఈ తీర్పు ఇచ్చారు.

శ్రీ రాఘవులు ఎన్నికైనట్టు ప్రకటించడంతో ఆంధ్రప్రదేశ్ శాసనసభలో కమ్యూనిస్టులు, వారి అనుయాయుల సంఖ్య 46 నుంచి 47 కు పెరిగింది. కాంగ్రెసు పార్టీ బలం 176 నుంచి 175 కు తగ్గింది.

సిక్కిం సరిహద్దున చైనా సేనలు

మహారాజకుమార్ వెల్లడి: రాష్ట్రంలో రక్షణచర్యలు

న్యూఢిల్లీ, జనవరి 5: ఇటీవల సిక్కిం సరిహద్దుపొడుగునా చైనాసైన్యాల సమీకరణ జరుగుతున్నట్లు కొంతవరకు కనుపిస్తున్నదని సిక్కిం మహారాజకుమార్ వెల్లడించారు.

సరిహద్దుల్లో వారు కందకాలు త్రవ్వుతున్నారనీ, తమ స్థావరాలను బలపరుచుకుంటున్నారనీ వస్తున్నవార్తలు నిజమేనని విలేకరులతో మాట్లాడుతూ ఆయన అన్నారు. సైన్యంగూడా కొంతవరకు సమీకరించబడుతున్నది. కాని అదేమంత భారీఎత్తున జరగటం లేదు అని ఆయన చెప్పారు.

సిక్కింప్రజలు అద్భుతమైన మన స్థైర్యంతో ఉన్నారనీ, పౌర రక్షణచర్యల్లోగూడా వారు ఎక్కువగా పాల్గొంటున్నారనీ ఆయన తెలిపారు.

రక్షణచర్యల సమిత్తం సిక్కింలో ఒక రక్షకదళాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఆసియా టెన్నిస్

న్యూఢిల్లీ, జనవరి 6: బాలత్‌లో ఫిబ్రవరి రెండవ తేదీనుంచి 10 వ తేదీవరకు జరిగే జూనియర్స్ పోటీలో పలుగురు ఆస్ట్రేలియా ప్రతిభలు పాల్గొనవచ్చు. శ్రీ ఎమర్సన్, శ్రీ ఫ్లెషర్, కుమారి మార్గరెట్ స్మిత్ కుమారి జెస్సీ టర్నర్ లేదా కుమారి చేస్ విపేస్ రావచ్చు.

గౌరవప్రదమైన శాంతినే భారత్ కాంక్షిస్తున్నది

ప్రధాని స్పష్టీకరణ: దేశంపై చైనా దండయాత్రకు కారణాలు

రర్యన్ విమానాలు ఈ నెలలో రావచ్చని సూచన

అలహాబాద్, జనవరి 6:

'మనకు కావలసింది శాంతి, స్నేహమే. కాని వాటికోసం గౌరవప్రదిష్టతను వదులుకొని అవమానాలను సహిస్తామనేదిమాత్రం కిల్ల.'—స్వస్థలమైన అలహాబాద్‌లోనూ, స్వకీయ నియోజకస్థానమైన సోరావోన్‌లోనూ ప్రధాన మంత్రి నెహ్రూ రెండు బహిరంగసభలలో చేసిన ఉపన్యాసాల సారాంశం ఇదే.

అలహాబాద్‌లో 40 వేల మంది హాజరైన బహిరంగసభలో ఉపన్యసిస్తూ ఆయన ఇట్లన్నారు: చైనా, పాకిస్తాన్‌సహా ఈ విశాల ప్రపంచంలోని సకలదేశాలతోనూ స్నేహసంబంధాలనే మనం వాంఛిస్తున్నాం. అంటే, జాతి ప్రతిష్ఠా గౌరవాలను విస్మరించి ఇతరదేశాలు అవ చూనిస్తే సహిస్తామనిగానీ, వాటి ఒత్తిడికి లొంగుతామనిగానీ అర్థంకాదు.

సోరావోన్‌లో 30 వేలమంది హాజరైన సభలో శ్రీ నెహ్రూ ఇట్లా అన్నారు: నివారాలను శాంతిపద్ధతులలో పరిష్కరించుకోవాలనే మన అభిప్రాయం. అందులో సందేహం ఏమీలేదు. అయితే అవమానాన్ని మనం సహించం. గౌరవంతోకూడిన శాంతే మనకు కావలసింది.

చైనాతో సరిహద్దుతగాదా పరిష్కారానికై ఆసియా ఆఫ్రికాదేశాలు అరు చేస్తున్నప్రయత్నాలను గురించి ప్రస్తావించి, శ్రీ నెహ్రూ, పరిష్కారానికి ఏప్రతిపాదనవచ్చినా దానిని భారతదేశం సంపూర్ణంగా పరిశీలిస్తుందనీ, అయితే అవమానానికి తలఒగ్గదనీ అన్నారు. భారతదేశం శాంతిని కాంక్షించేదేగం అయినప్పటికీ తనపై దురాక్రమణను ఎంతమాత్రం సహించదు. సర్వశక్తితో ప్రతిఘటించి తనమానాన్ని రక్షించుకొంటుందని అని శ్రీ నెహ్రూ అన్నారు.

సరిహద్దుపోరు నిలిచినంతమాత్రాన దేశానికి చైనాప్రమాదం తొలగినట్లు తలచరాదని ఆయన హెచ్చరించారు. ఈ ప్రమాదం ఇంకా కొంతకాలం ఉంటుందనీ, దీనిని తొలగించుకొనటానికి మనం తయారుకావాలనీ, చైనాతో అనలు తగాదా ఇంకా తీరలేదనీకూడా ఆయన అన్నారు.

అలహాబాద్ హైకోర్టు న్యాయవాదుల సంఘం, విశ్వవిద్యాలయాధ్యాపకుల సంఘాలు, వైద్యసంఘం మొదలైనవాటి ఆధ్వర్యాన జరిగిన ఒక సమావేశంలో ఉపన్యసిస్తూ శ్రీ నెహ్రూ చైనా మనతో దండయాత్ర చేయటానికి కారణాలేమిటో ఇట్లా వివరించారు: ఆసియాలో తనతో పరితూగగల వారెవరూ పుండరాదని చైనా కాంక్ష. ఆసియాలోని తలమాన్మ దేశాలన్నీ తనకు తలవొగ్గాలని దాని కోరిక. మనదేశం స్వతంత్రం అయినప్పటి నుంచీ కమ్యూనిజంద్వారాకాక ప్రజాస్వామ్య పద్ధతులలో శీఘ్రప్రగతిని సాధిస్తున్నది. ఇది చైనా భారతదేశాలను పోల్చిచూసే విషయం అయింది. టిబెట్టులో తనకువచ్చిన చిక్కులకు మనమేదో కారణం అయినట్టు భావిస్తున్నది. ఏ రాజ్యకూటమిలోనూ చేరరాదన్న మన విదేశాంగవిధానం కూడా దానికి నచ్చలేదు. నిజానికి మనం అటువంటి విధానాన్ని అనుసరించటం లేదనీ, పాశ్చాత్యుల పక్షమనే వుంటున్నామనీ ఆ దేశం అంటూవచ్చింది. ఈ దండయాత్ర ద్వారా దానిని రుజువుచేయాలనికూడా తలచి వుంటుంది. ఏ కూటమికీ చెందని దేశాలకు రష్యా సహాయం చేయటం కూడా చైనాకు నచ్చలేదు. అందుచేత తనకు తప్పు పరదేశానికీ సహాయం చేయకుండా రష్యాపై ఒత్తిడి తీసుకువచ్చే పరిస్థితులను కల్పించాలని అది తలపెట్టింది.

కమ్యూనిజంలో తామే పండితులమని చైనా పెద్దలఅహంకారం. భారతదేశాన్నిమట్టడిస్తే ఆసియాలో ఏదేశంకంటే కూడా తామే బలవంతులమని ప్రపంచానికి చాటవచ్చునని వారి అభిప్రాయం.

వీటికితోడు, మనదేశంలో విచ్ఛిన్నశక్తులు చాలా కలవనీ మన కమ్యూనిస్టులు తనపక్షం వహించి, సహాయపడతారనీ కూడా చైనా భావించటం ఈ దాడికి దానిని పురికొల్పి వుంటుంది.

కాని దండయాత్ర వచ్చేసరికి దేశమంతా ఒక్కటై నిలవటంతో వారి అంచనాలన్నీ తారుమారైనాయి. ఇప్పుడు దేశం నిరంతరం సన్నద్ధమై వుండవలసిన స్థితి ఏర్పడింది. చైనావారి పొరుబిరమ. ఎన్నాళ్ళు వుంటుందో తెలియదు. మనం పన చైన్యానిక, పారిశ్రామిక ప్రాధాన్యతను బలిస్థం చేసుకోవాలి. అన్నిటినీ మించి ప్రజల ఆత్మవిశ్వాసం, దృఢసంకల్పమే దేశానికి రక్ష.

ప్రధాని, శ్రీమతి ఇందిరాగాంధీతో కలిసి, నిన్న ప్రొద్దున ఇక్కడికి వచ్చారు. చైనా దండయాత్ర జరిగిన తర్వాత వారు ఇక్కడికి రావటం ఇదే మొదటిసారి. అలహాబాదు పౌరులు వారికి ఘనమైన స్వాగతం ఇచ్చారు.

కొత్త శకం

ప్రధానమంత్రి మొన్న లక్నోలో బ్రహ్మాండమైన బహిరంగసభలో ఉపన్యసిస్తూ, అక్టోబరు 20-న భారతదేశ చరిత్రలో కొత్తశకం ఆరంభం అయిందన్నారు. చైనా ఆ నాడు మనదేశంపై దండయాత్రజరిపి, మనత్యాగమైనవున్న మనల్ని మేల్కొల్పింది నీపా, అదే సరిహద్దులో చైనా శతఘ్నులూ, ఫిరంగులూ ఢాం, ఢాం అని ప్రేలటం ప్రారంభం కావటంతో మన మత్తు వదిలిపోయింది. అంతరంగిక కలహాలన్నీ అంతరించి, జాతి యావత్తూ ఏకంగా దేశరక్షణకు నడుం బట్టుకొన్నది. ఈ బకమత్యాన్ని నిలుపుకొని మనం మన తక్షణ లక్ష్యాన్నేకాక, తుది లక్ష్యమైన దేశాభ్యుదయాన్ని కూడా సాధించుకోవాలి అని ఆయన అన్నారు.

ఏ రాజ్యకూటమిలోగా చేరరాదన్న మన విదేశాంగవిధానాన్ని విడనాడటమనేది అనుభవమని శ్రీ నెహ్రూ వక్కాణించారు. ఆ పని జేస్తే మనకు భవిష్యత్తే పుండదన్నారు. ప్రజలలో విశ్వాసం లేనివారు, పిరికివారు, దుర్బలులే ఈ విధానాన్ని విసర్జించాలని అంటున్నారనీ, ఏది ఏమైనా సరే ఆ పని జేసేదిలేదనీ, ఆయుధాలున్నా, లేకపోయినా ప్రజలను ఎటువంటి అవాంతరాల్నీ ఎదుర్కొనటానికైనా సిద్ధం జేస్తామనీ శ్రీ నెహ్రూ అన్నారు. అవిధానాన్ని వదిలేస్తే మన స్వాతంత్ర్యం అంతరించినట్లే నన్నారు.

మిత్రరాజ్యాలనుంచి ఆయుధాలను కోరటంలో హాని ఏమీలేదు. కాని మన భద్రతను మరొకని చేతులకు అప్పగించజాలము. ఆ పని జేస్తే మన స్వాతంత్ర్యం కొండ ఎక్కినట్లే. ఏదుష్టశక్తికీ మనం దాసోహమనేది లేదు. పురాతనవు ఆయుధాలతో చైనాసరే పారిపోతుతాము. మన విజయానికి కావలసింది ప్రజల ఆత్మవిశ్వాసం, దృఢసంకల్పం, పరాక్రమం.

ప్రధాన విధానాలే రష్యా చైనాల మధ్య విభేదాలు వున్నాయి. సమస్యలను సమరం ద్వారా పరిష్కరించాలని చైనా వుద్దేశం. ఏ కూటమికీ చెందరాదనే విధానంలో చైనాకు విశ్వాసంలేదు. రష్యాసంగతి వేరు. మనం మన విధానాన్ని విసర్జిస్తే చైనా చాలా సంతోషిస్తుంది అని ఆయన అన్నారు.

ప్రథమ ప్రజాయుద్ధం

శ్రీ నెహ్రూ రాష్ట్రీకాంగ్రెస్ సంఘ సభ్యుల సమావేశంలో ఉపన్యసిస్తూ చైనాలో మనం చేస్తున్నదే మనదేశంలో ప్రథమ ప్రజాయుద్ధం అన్నారు. ఇది చాలాకాలం సాగవచ్చునని కూడా అన్నారు.

పత్రికా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ రష్యా మిగ్‌విమానాలు కొన్ని రంగేలో రానున్నవని సూచనగా అన్నారు.

మహిళా సభలో ఉపన్యసిస్తూ యుద్ధ కృషిలో మహిళలు వెనుకబడరాదనీ, స్వాతంత్ర్య పోరాటంలో వలె ఇప్పుడుకూడా మగవారితో పోటీగా నిలబడాలనీ అన్నారు.

పౌరరక్షణ సందర్భాలు సమావేశంలో మాట్లాడుతూ, కందకాలు తవ్వటం, దీపాలు తీసివేయటం మొదలైన రక్షణ కార్యక్రమాలపాలు ఎంతమాత్రం మంచివికావనీ, సాహసంతో దాడులను ఎదుర్కొనేందుకు సన్నద్ధులు కావాలనీ శ్రీ నెహ్రూ అన్నారు.

జాలియన్ విద్యార్థి సైన్యపు శిబిరంలో మాట్లాడుతూ విద్యార్థులంతా దేశాన్ని రక్షించేందుకు సామర్థ్యాన్ని ఇచ్చే శిక్ష పొందాలనీ, దేశాన్ని రక్షించటం ఎట్లాగో తెలుసుకోనంతవరకూ వారి విద్య పూర్తి అయినట్లు కాదనీ అన్నారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, జనవరి 6: సాయంత్రము, గవర్నరు జాలియ రక్షణనిధికోసము గుజరాతీ వైజ్ఞానిక సంఘం ఏర్పాటుచేసిన వైజ్ఞానిక కార్యక్రమానికి హాజరయ్యారు.

సింహావలోకనం

ప్రధాని పలుకుబడి

* శ్రీకృష్ణ భాటియా *

మిత్రులు బారినుంచి ఆత్మరక్షణ చేసుకోవాలని ప్రధానమంత్రి కోరుతుంటే, ఆయనకు తోడ్పడవలసిందని కాంగ్రెసు వాదులను ఉద్బోధిస్తూ ఇటీవల పెర్కుటనవ్యాసాలు విడవచ్చాయి.

శ్రీ నెహ్రూమీద జరిగే దాడులను తిప్పికొట్టవలసిందిగా పార్టీని ఆదేశిస్తూ అఖిల భారత కాంగ్రెసు సంఘం ఆదివ్య ఒక విజ్ఞప్తి జారీ చేసింది. ఆ తరువాత కొందరు రాష్ట్రనాయకులు ఈ భావాన్నే ప్రతిధ్వనింపజేశారు. ఇదంతాచూస్తే ప్రధానమంత్రి రాజకీయంగా పెద్దనిచిక్కును ఎదుర్కొంటున్నారా? అని అనిపిస్తుంది. నిజానికి ఇంతకంటే గొప్పఆపాపా మరొకటి ఉండదు.

శ్రీ వినోదానంద్‌ఝా, మరి కొందరు ఇతరులు అఖిల భారత కాంగ్రెసు సంఘం సూచనను పురస్కరించుకుని అమితమైన ధైర్యంతో కత్తులు, డాళ్లు పుచ్చుకుని శ్రీ నెహ్రూ రక్షణకు ఉద్యమించారు. వీరు కేవలం నీడతోనే పోరాడుతున్నారని తేలిపోవటం భాయం. వీరి ఉత్సాహం ప్రశంసనీయమేకాని, పాపం అది తప్పదారిపట్టింది.

ప్రధానమంత్రిమీద చిరకువడుతూ ప్రొఫెసర్ రంగా ఉపన్యాసంచేస్తే చెయ్యవచ్చు. స్థానిక ప్రతిపక్ష కార్యకర్తలు కొందరు ఆగ్రహావేశంతో ఒక లేఖవ్రాస్తే వ్రాయవచ్చు. సంగతి సందర్భాలు అంతగా తెలీనివి విదేశీ పత్రికా విలేకరి ఒకరు ఆయన పడిపోవటం భాయమని జోస్యం జెబితే చెప్పవచ్చు. కాని ఇలాంటి దాడులన్నీ గతంలో ఎదుకూ కొరగాకుండా పోయాయి. ఈ నాడు వాటి ప్రయోజనం అంతకంటే ఎక్కువ వుండదు.

ఈ నాడు ప్రధానమంత్రికి గత కొన్ని మాసాలలో ఎన్నడూ లేనంతటి అండఉన్నది. శ్రీ నెహ్రూయందు వల్లమాలిన భక్తిగాని, విశ్వకోపంగాని లేనివారందరికీ ఈ విషయం స్పష్టంగా తెలుస్తూనేఉంది. చెదురుగా కొన్ని వర్గాలవారు అప్పుడప్పుడు విమర్శిస్తూనే ఉన్నా, ప్రజలఅండ రాజకీయ సక్సాలఅండ, ఇటీవల ఎన్నడూ లేనంతంగా ఇప్పుడు ఆయనకు ఉన్నది.

అక్టోబరుమాసంలో చైనీయుల దండయాత్ర ప్రారంభమైన వెంటనే, శ్రీ నెహ్రూ పరిస్థితి కొంతవరకూ దెబ్బతిన్నది. శ్రీ కృష్ణమీనన్ ఒకపెద్ద గుది బండగా ఆయన మెడకు తగులుకున్న రోజు లవి. ఆ భారాన్ని త్రోసివుచ్చాలని నిర్ణయించుకున్నా ఉత్తర క్షణాన శ్రీ నెహ్రూ ప్రజలో తమ పలుకుబడిని నిల్పుకోగలిగారు.

ఇప్పుడు శ్రీ నెహ్రూపట్ల "భక్తి ఉద్యమం" సాగిస్తున్న కాంగ్రెసువాదులు, ఒక వింతవాదన లేవదీస్తున్నారు. శ్రీ మీనన్ మీద జరిగినదాడి. ప్రధానమంత్రిని కూలత్రోయటానికి చేయబడిన కుట్రలో మొదటి దశ అని వీరు అంటున్నారు. వీరు విషయాలను తలక్రిందులుగా పరిశీలించి చూస్తున్నారా? అని అనిపిస్తుంది. అసలు సంగతి ఏమంటే మా జీ రక్షణమంత్రికోసం ఉద్దేశించబడిన బాణాలను అనాలోచితంగా తామే స్వీకరించి దానికి ముందుకు రావటంతో ప్రధానమంత్రి పలుకుబడి కొంతవరకూ క్షీణించింది.

శ్రీ మీనన్ భవిష్యత్తుగూర్చి ఒక నిర్ణయానికి వస్తున్న రోజులలో శ్రీ నెహ్రూ అత్యంత వాత్సల్యంగాను, ఆత్మ విశ్వాసం కొంతవరకూ కోల్పోతున్నట్టుగానూ కనిపించారని; ఆయన మంత్రివర్గ సహచరులు, పార్లమెంటు సీనియర్ సభ్యులు చెప్పారు. ఆ దశనుంచి ఆయన త్వరగా బయటపడటం ముదావహం. ఆ తరువాత పార్లమెంటులో ఆయన చేసిన ప్రకటనలో సుస్థిరచిత్తమైన ఆత్మవిశ్వాసం స్ఫురించింది. సోమవారంనాటి పత్రికా విలేకరుగోష్ఠిలో మంచి హుందాగా కనిపించారు. నీఫోలో జనరల్ కాల్ సైనికాధిపత్యంవంటి కొన్ని వెగటైన విషయాలకు సంబంధించిన ప్రశ్నలకు సైతం ఆయన గట్టిగా సమాధానం చెప్పారు.

దీనిఅర్థం ప్రధానమంత్రిమీద విమర్శలే రావటంలేదనికాదు. విమర్శకులసంఖ్య పెద్దదిగానే ఉన్నా, ఆయన గద్దెదిగిరావాలని వాదించే వారుమాత్రం అరుదుగా కనిపిస్తారు. నిజానికి ఈ రోజులలో శ్రీ నెహ్రూకు వారసుడు ఎవరా? అన్న సమస్య ఉత్పాదంతో పలవరిస్తున్నవారేలేరు. గత రెండుమాసాలలో ఈ సమస్య తలఎత్తటమే లేదు.

* * *

సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్‌కు ఎట్టిలోపాలుఉన్నా—పంజాబ్‌లో ఆయనకు సన్నిహితంగా ఉన్నవారు ఇని చాలానే ఉన్నాయంటారు. పిరికితనం, సంకోచమాత్రం మచ్చుకైనా కానరావు. నిజానికి ఆయన ధైర్యమే ఇతరులకు ఒక్కొక్కప్పుడు సంభ్రమాశ్చర్యాలు కలిగిస్తుంది.

పెద్దపెద్ద మంత్రివర్గాలతో సతమతమవుతున్న పెక్కుమంది ముఖ్యమంత్రులు చెయ్యలేని సాహసం ఈ వారంలో సర్దార్ కైరాన్‌చేశారు. తమ మంత్రివర్గంలోని అధిక సంఖ్యాకులను నిర్దాక్షిణ్యంగా తొలగించారు. 32 మంది సభ్యులుగల మంత్రివర్గాన్ని ఎనిమిదిమందికి పరిమితం చేశారు.

సర్దార్ కైరాన్ ఇడ్డానికి ఎరఅయినవారికి ఈ చర్య పాశవికంగానే కనిపించవచ్చుగాని, ప్రజలకుమాత్రం ఆనందం కలిగిస్తుంది. మంత్రుల తలలు ఎగిరిపోవటం అధికారంలో లేనివారికి ఎప్పుడూ ఒకవిధమైన సంబరం కలిగిస్తూనే ఉంటుంది. పంజాబ్ కాంగ్రెసు పార్టీలో సర్దార్ కైరాన్ మళ్లీ పటిష్టమైన తిరుగుబాటుదారుల వర్గాన్ని ఎదుర్కోవలసి వచ్చినా, ప్రజలలోమాత్రం ఆయన పలుకుబడి పెరుగుతుంది.

పంజాబ్ ముఖ్యమంత్రి చూపిన పాపం మెచ్చుకోతగిందే అయినా దానికి రాజకీయ ప్రేరణలతో బొత్తిగా సమిత్తంలేదని అనుకునే వీలులేదు. ఎన్నికలలో అతికష్టంమీద ఎలాగో బయటపడినమీదట అధిష్ఠానవర్గం తమమీద రుద్దిన వారినందరినీ శ్రీ కైరాన్ ఇప్పుడు వదుల్చుకోగలిగారు. తమ ముఖ్యమంత్రిపదవికి ఎసరుపెట్టగలవారినందరినీ విరగడ చేసుకోగలిగారు.

ప్రస్తుత అసాధారణ పరిస్థితికి అనుగుణంగా పరిపాలనా వ్యవస్థను పునర్వ్యవస్థీకరించుకునేందుకే ఆయన శ్రీ బ్రిష్‌భాన్‌ను, గ్యానీ కర్తార్‌సింగ్‌ను బర్తరఫ్ చెయ్యలేదని స్పష్టంగానే తెలుస్తోంది. ఈ ఇద్దరు నాయకుల పలుకుబడి ఇటీవల సంవత్సరాలలో కొంత తగ్గినా, ఇంకా గణనీయంగానే ఉన్నది. వారికి పరిపాలనానుభవంకూడా విస్తృతంగా ఉన్నది. అసాధారణ, పరిస్థితిని ఎదుర్కొనటంలో అంత సామర్థ్యంలేని కొందరు ఇతరులు మాత్రం ఎలాగో తప్పించుకోగలిగారు.

శ్రీ బ్రిష్ భాన్ మాజీ పెప్సూ రాష్ట్రం ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. అరాష్ట్రం పంజాబ్‌లో విలీనంచెందినతరువాత, కైరాన్‌మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రిగా నియుక్తులయ్యారు. పెప్సూలో ఆయన మంచి అండ ఉన్నదని వదంతి. కాని 1957 ఎన్నికలలో ఓడిపోవటంతో ఐదేళ్ళపాటు పదవి లేకుండా పోయింది. గత సంవత్సరం మళ్ళీ మంత్రివర్గంలో స్థానం లభించిన తరువాత, సర్ద

హైదరాబాదు వార్తలు:

వ్యవసాయాభివృద్ధికి రైతులు శాస్త్రజ్ఞులు సయోధ్య అవసరం

డా॥ పిక్కెట్ సలహా: అమెరికాలోని భారత విద్యార్థుల గూర్చి ప్రశంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5: వ్యవసాయం అభివృద్ధికి శాస్త్రజ్ఞులు, రైతులమధ్య సయోధ్య అవసరమని, భారత్‌లో అది ఎక్కడా కన్పించడంలేదని, అమెరికాలో ఆశ్చర్యకరమైన పంటలు పండడానికి ఈ సయోధ్యయే కారణం అని డా॥ విలియం పిక్కెట్ హైదరాబాద్ లైన్స్‌క్లబ్ ఆధ్వర్యాన రిట్జ్ హోటల్లో జరిగిన సభలో మాట్లాడుతూ అన్నారు.

వ్యవసాయ విషయాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సలహా ఇవ్వడానికి డా॥ పిక్కెట్ ఇక్కడకు వచ్చారు. సెహబు రైస్ కంబ్యు అధ్యక్షులు శ్రీ కే. ఆర్. నందగోపాల్ అధ్యక్షతవహించారు. డా॥ పిక్కెట్ ఈ సందర్భములో భారత్‌కు అమెరికాచేసిన సహాయాన్ని గూర్చిగూడా మాట్లాడారు. అమెరికా చేసిన సాంకేతిక సహాయం ఇంతవరకు పుస్తకాల రూపంలోను, సరికరాలరూపంలోను, సాంకేతిక నిపుణుల పంపడంగాను జరిగిందని, ఇందువల వ్యవసాయ విద్యార్థులకు ఎక్కడ ఏమి జరుగుతున్నదో తెలుసుకోగల అవకాశం ఏర్పడిందని అన్నారు.

అమెరికాలో పరిశోధన చేస్తున్న భారత్ విద్యార్థులను గురించి మాట్లాడుతూ ఆ విద్యార్థులు మంచి తెలివిగలవారని, అమెరికన్‌లు వారిని ఎంతగానో మెచ్చుకుంటున్నారన డా॥ పిక్కెట్ చెప్పారు.

వారు భారత్ సౌహార్ద రాయబారులు అన్నారు.

మాజీ సైనికుల అవస్థలు: ముఖ్యమంత్రి విన్నపం

జూబిల్‌హిల్స్, ఎర్రకుంట సయోజకవర్గాల శాసనసభ్యులు (శ్రీమతి రోడామిస్త్రీ, శ్రీ ఎం. ఏ. రషీద్‌లు ముఖ్యమంత్రిని నిన్న కలుసుకొని మక్కాదర్వాజా, చాంద్రాయణగుట్ట, మొహమ్మద్‌షాహీ సబ్ ఆసిఫ్‌నగర్ మొదలైన చోట్ల మాజీ సైనికులకు నోటీసులు జారీ అయిన విషయంపై విన్నవించుకున్నారు. ప్రాంతాలలో నివాసస్థలాలు ఏర్పాటు చేసుకొనివున్న మాజీ సైనికులకు భారీయేయవలసిందిగా వచ్చిన ఈ నోటీసులను గురించి మరి కొంతమంది శాసనసభ్యులు ఇంతకుపూర్వమే రవాణామంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ విజ్ఞప్తి చేసివున్నారు.

ఇప్పుడు పై శాసనసభ్యుల విన్నపాన్ని ముఖ్యమంత్రి సావధానంగా ఆలకించి, ఈవ్యవహారాన్ని ఏదోరకంగా పరిష్కారం చేయగలమని హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది. ఇప్పుడు ఈ మాజీ సైనికులు వుంటున్నస్థలాలు వారికి ఇవ్వడం అసాధ్యమైతే, వేరే స్థలాలు ఇప్పించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తానని ముఖ్యమంత్రి అన్నారట.

విద్యుచ్ఛక్తిశాఖలో ఉద్యోగుల తొలగింపు

విద్యుచ్ఛక్తి శాఖాతాలూకు భవననిర్మాణ విభాగాలలో ఉద్యోగాలలోంచి తొలగించబడిన ఉద్యోగుల వ్యవహారాన్ని గూర్చి ఆలోచించడానికి రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి జనవరి 10, 11 తారీకులలో విద్యుచ్ఛక్తిబోర్డు, లేబరు కమిషనరు, కార్మికుల ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నారు. నవంబరులోగూడా ఈవిషయమై సమావేశాలు జరిగివున్నాయి. ఇప్పుడు జరిగే సమావేశానికి విద్యుచ్ఛక్తిమంత్రి శ్రీ సుబ్బారెడ్డిగూడ హాజరౌతారు.

1963 సంస్కృత ప్రవేశ పరీక్షలు

1963 ఏప్రిల్‌లో జరిగే సంస్కృత ఎంట్రెన్సు పరీక్షలు విజయనగరం, రాజమండ్రి, బందరు, తెనాలి, నెల్లూరు, తిరుపతి, అనంతపురంలలో జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల కమిషనర్ ప్రకటించారు.

బాలలచిత్రాల ప్రదర్శనం

శంకర్స్ అంతర్జాతీయ బాలల చిత్ర ప్రదర్శనాన్ని మొన్న 2వ తేదీనాడు మేయరు శ్రీమతి జె. కుముదిని దేవి పారిశ్రామిక ప్రదర్శనం ఆవరణలో ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ లలితకళా ఎకాడెమీ, ప్రదర్శన సంఘముల అధ్వర్యాన్ని ఇది ప్రారంభించబడింది. అకాడెమీ అధ్యక్షులు శ్రీ నరోత్తమ రెడ్డి అతిథులకు స్వాగతం ఇచ్చారు. ఆతర్వాత అందరు చిత్రాలను సందర్శించారు. అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం కార్యదర్శి శ్రీ దయాకర్ శాస్త్రి వందన సమర్పణ చేశారు.

రక్షణ నిధికోసం "లవ్ మ్యారేజి"

జాతీయ రక్షణనిధికి విరాళాలు వసూలుచేసే నిమిత్తం హైదరాబాదు బద్రూకా వాణిజ్య కళాశాల విద్యార్థులు గత ఆదివారంనాడు "లవ్ మ్యారేజి" అనే నాటకాన్ని స్థానిక లిబర్టీ టాకీస్‌లో డా॥ బి. రామకృష్ణారావు అధ్యక్షతను ప్రదర్శించారు. రాజా వన్నాలాల్ పీటీ, రాజా శ్రీనివాస్ జి. బద్రూకా, శ్రీ ఘూతజీ, శ్రీ ఛగే ప్రభృతులు హాజరైనారు. ఈ సందర్భంలో రక్షణనిధికి రు. 2501 లు వసూలు అయింది.

రాజమండ్రి పేపరుమిల్సు మేనేజరు కార్యాలయం

హైదరాబాద్, జనవరి 5: ఆంధ్రాపేపరు మిల్సు జనరల్ మేనేజరు శ్రీ యం. ఆర్. పాయి, ఒక శాఖాధిపతిగా వ్యవహరిస్తారు. ఏప్రిల్ 1వ తేదీన జనరలు మేనేజరు తమ కార్యాలయమును హైదరాబాద్‌నుండి మారుస్తారు.

ఉమేశ్ నగర్ మెయిల్ ప్రమాదం

మరణించింది 38 మందేనట

అక్కోలా, జనవరి 5 ఉమేశ్‌నగర్ మెయిలు ప్రమాదంలో 38 మంది మాత్రమే చనిపోయినట్లు ఈశాన్య రైల్వే ప్రజా సంబంధ విభాగాధికారి, ప్రమాదం జరిగిన స్థలంనుంచి వచ్చిన వార్తలను ఉట్టంకించి తెలియ జేస్తున్నారు.

ప్రమాదం జరిగిన చోటికి వెళ్ళివచ్చిన పి. టి. ఐ. విలేఖరి మరణించిన వారి సంఖ్య 46 అని వార్త పంపారు. ఇంతవరకు రైల్వే అధికారులు ఆ వార్తను ధృవపరచలేదు.

గాయపడిన వారిలో 20 మంది ప్రథమ చికిత్స అనంతరం తిరిగి ప్రమాణం చేశారు. 55 మందికి ఖగారియా ఆస్పత్రిలో, 13 మందికి సమస్తిపూర్ రైల్వే ఆస్పత్రిలో వైద్యం జరుగుతోంది.

మరణించిన వారి భౌతిక దేహాలను 38 పోలీసులు వశం చేసుకున్నారు.

మిన్నెకలులో అదనపు పోలీసు

హైదరాబాద్, జనవరి 5: గుంటూరు జిల్లా, నరసారావుపేటతాలూకా మిన్నెకల్లు గ్రామంలో డిసెంబరు 28 నుండి అరునెలలు కాపుదల పోలీసు బలగాన్ని వుంచాలని వుత్తర్వు చేశారు.

అదనంగా 3 వేల మంది వైద్యులు

ఈ ఏడాదిమధ్యలో లభ్యం: థకర్ సంఘ సిఫార్సులు

న్యూఢిల్లీ, జనవరి 4: థకర్‌సంఘం రూపొందించిన మానవశక్తి వినియోగశిక్షణ కార్యక్రమాలు అనుసరించి ఈ ఏడాది మధ్యలోనే సుమారు 3 వేల మంది వైద్యులు అదనంగా వృత్తి నిర్వహణకు ముందుకు రాగలరని తెలిసింది. మామూలు లెక్కలయితే వారు తమ కోర్సులను 1964 లో ముగించి వుండేవారు.

యం. బి. బి, యస్. కోర్సు అగ్గించడం, వైద్య సిబ్బందులకు ఏడాది "ఇంటర్న్‌షిప్" ఏర్పాటుచేయడం, మాత్రమేగాక ఇంజనీరింగు సిబ్బందులకు డిప్లొమాదారులకు ఒకవేడాది కలిసివచ్చేవిధంగా సంక్షిప్త కోర్సులు వుండాలనికూడా ఈ సంఘం సిఫార్సు చేసింది.

పారిశ్రామిక శిక్షణ సంస్థలలో త్వరగా ముగిసే శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించడం, మూలంగా ఏటా 60 వేలమంది వృత్తితెలిసిన వారు ఉద్యోగాలకు సిద్ధంకాగలరు.

రాష్ట్ర ప్రభుత్వాలతోను, ఉన్నత విద్యా సంస్థలతోను, పరిశ్రమలతోను సంప్రతించాకనే సాంకేతిక మానవశక్తి సంఘం తగు కార్యక్రమాలు సిద్ధంచేసింది. కనుకనే రక్షణకు, ప్రణాళికలోని కీలక రంగాలకు, అవసరమయిన మానవశక్తిని సమకూర్చడం సాధ్యమని ఈ సంఘం ఆశిస్తున్నది. ఈ సిఫార్సుల కనుగుణంగా సత్వరచర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను కోరింది.

కాంటర్‌బరీ డీన్ రాజీనామా ఆమోదం

లండన్, జనవరి 4: కాంటర్‌బరీ సుశాధిపతి రెవ. హ్యూలెట్ జాన్సన్ తమ "డీన్" పదవికి రాజీనామా సమర్పించారు. ఆర్చిబిషప్ దీనిని ఆమోదించారు. శ్రీ జాన్సన్ కమ్యూనిస్టు అధ్వర్యానగల ప్రపంచ శాంతి కాంగ్రెసులో సభ్యులుగా శ్రద్ధగా పనిచేస్తూ వచ్చారు.



కేంద్ర శాస్త్రపరిశోధన, వైజ్ఞానికవ్యవహారాలశాఖమంత్రి శ్రీ హుమయూన్ కబీర్ ఇటీవల హైదరాబాద్‌లో చక్రవర్తి బహదూర్ షా జాఫర్ శతవార్షికోత్సవాలకు ప్రారంభోత్సవం జరిపారు.

రాజమండ్రి కాగితం మిల్లులో ఎం. డి. పోస్టుల సడుకు నిల్వ

అమ్మకంగాక పడివున్న పరిస్థితి: రాష్ట్ర పరిశ్రమల మంత్రి వెలడి

తెలంగాణాలో వచ్చేయేడు పారిశ్రామిక వాడల స్థాపనకు రు 51 లక్షలు కేటాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 5: గ్రామీణ ప్రాంతాలతో సహా తెలంగాణాలోని వివిధజిల్లాలలో పారిశ్రామికవాడల ఏర్పాటుకు 1963-64 లో రు 51 లక్షలు ఖర్చుచేయనున్నట్లు పరిశ్రమల మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య నేడుపత్రికాప్రతినిధులకు వెల్లడిచేశారు.

ప్రభుత్వానుమతి లభించడం ఆలస్యమైనందున తెలంగాణా ప్రాంతీయ సంఘం సూచించిన విధంగా ఈ ఏడాది పారిశ్రామిక వాడల ఏర్పాటుకు కేటాయించిన మొత్తాన్ని ఖర్చుపెట్టలేక పోయినట్లు వారు అంగీకరించారు. ఈ మొత్తాన్ని వచ్చేఏడాది ఖర్చుపెట్టదలచిన మొత్తాన్ని కలిపి రు 51 లక్షలను ప్రభుత్వం ఈ పథకంపై ఖర్చుపెట్టదలచింది. తెలంగాణా తొమ్మిది జిల్లాలకు కనీసం కనీసం ఒక పారిశ్రామికవాడ ఉండేలాగున చూస్తామని మంత్రి తెల్పారు. ప్రస్తుతం పారిశ్రామికవాడలుఉన్న నాలుగు స్థలాలు: హైదరాబాదు (వనస్థలిపురం), పటాన్‌చెరువు (మెదక్ జిల్లా) వరంగల్, నిజామాబాదు. వచ్చేఏడాది మిగతా జిల్లాల్లోకూడా ప్రారంభించనున్నట్లు శ్రీ లక్ష్మీనరసయ్య తెల్పారు.

రాజమండ్రి ఆంధ్రపేపరు మిల్లులు ఉత్పత్తిచేసిన కాగితం సుమారు రు. 20 లక్షల నరకు మిగిలిపోయిందని ఏజెంట్లు కాగితాలను తీసుకోకపోవటం ఒక కారణమని కమిషన్‌ను 5 శాతం నుండి 7½ శాతానికి పెంచాలనే ఏజెంట్ల కోర్కెను ప్రభుత్వం యిప్పుడు ఆమోదించినదని వారు తెల్పారు. వచ్చే 6 నెలల్లోగా మిగిలిపోయిన యావత్తు నిల్వలను ఏజెంట్లు తీసుకుంటారని ప్రభుత్వం భావిస్తున్నది.

రాజమండ్రి పేపరుమిల్లుల విస్తరణ కార్యక్రమాన్ని ధవళేశ్వరంవద్దగాక ప్రస్తుత స్థలంవద్దనే సాగించటానికి ప్రభుత్వం నిర్ధరించుకున్నదని మంత్రి చెప్పారు. విస్తరణవల్ల ఉత్పత్తి ప్రస్తుత 5 లక్షల టన్నులనుండి 55 లక్షల టన్నులకు పెరుగుతుంది. విస్తరణకు రు 4 కోట్లు పెట్టుబడి పెట్టవలసియున్నది. ప్రస్తుత పెట్టుబడి రు 3 కోట్లుగాక ఇది అదనం.

రాజమండ్రి మిల్లులనుండికాయితాలను కొనటానికి మద్రాసు, మైసూరు ప్రభుత్వాలు ఇటీవల ఉత్తర్వులిచ్చాయని మంత్రి వెల్లడించారు.

ఐదు ఉప్పుల్లు కప్పు కొన్నా ఆగని చలి

గాయపడ్డ భారతసైనికుల బాధల గాథ

తేజ్‌పూర్, జనవరి 4: బుధవారంరాత్రి జాంగ్‌నుంచి తేజ్‌పూర్‌కు 107మంది భారత యుద్ధఖైదీలను తీసుకొనివచ్చిన భారత రెడ్‌క్రాస్ బృందం 14,000 అడుగుల ఎత్తున కరుసేలాలో ఎముకలుకొరికే చలిలో 17గంటలు గడిపిన గాథ నేడిక్కడ తెలియవచ్చింది.

చైనీయులు ఈ యుద్ధఖైదీలను ఈ మధ్యనే భారత రెడ్‌క్రాస్‌కు బంగ్‌పర్ద అప్పగించారు. అప్పగించేముందు ప్రచారధోరణిలో ప్రసంగాలుచేశారు. వారివెంట జర్నలిస్టులు, కెమెరామన్ వచ్చారు.

భారత సైనికులు తేజ్‌పూర్‌లో కొంత విశ్రాంతి తీసుకొన్నారు. దరిమిలా వీరిని డిల్లీకి పంపారు.

సేలాలో క్షతగాత్రులైన, వ్యాధిగ్రస్థులైవున్న భారతసైనికులు చలికి తట్టుకోలేక పడిన యమబాధలను రెడ్‌క్రాస్ ప్రతినిధి ఒకరు విలేఖరులకు తెలియజేశారు.

దట్టమైన మంచు పడడంవల్ల సేలాలో సోమవారం ఆగిపోవలసివచ్చిందని అన్నారు. భారత సైనికులు ఒక్కొక్కరు బజీదుగట్టుకొన్నా చలికి తాళలేక, కాళ్ళు చాపుకోలేక పోయారని, ఒకరు ఆరాత్రే చలికి చనిపోయారని చెప్పారు.

అఖిలభారత తెలుగు రచయితల సభలో గోష్ఠి: కథలు నవలల్లో, కథల్లో ప్రజాజీవితం ప్రతిబింబించాలి

కథకుల రచయితల అనుభవాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) రాజమండ్రి, డిసెంబర్ 5:

"కథలప్రయోజనము ఆనందాన్ని కలిగించడమేతప్ప మరేమీ కాదని, దాంపత్యజీవితము కథలకు అద్భుతమైన వస్తువు" అని నేడు ఇక్కడ అఖిలభారత తెలుగురచయితల మహాసభ ఏర్పాటుచేసిన కథలు - నవలలగోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ ముని మాణిక్యం నరసింహారావుఅన్నారు. సభకు శ్రీ గిడుగు సీతాపతి అధ్యక్షతవహిస్తూ నేడు వెలువడుతున్న కథలు బాగుంటున్నాయన్నారు.

శ్రీ ముసిమాణిక్యం నరసింహారావు ఇలా చెప్పారు: "నేను కథలు చాలా వ్రాశాను. కాని ఇల్లు, ఇల్లాలు తప్ప ఏమీ వ్రాయలేదు. కథల ప్రయోజనము ఆనందమే అని తప్ప మరొకటి అని నాకు తెలియదు. కథావస్తువు గృహస్థజీవితము తప్ప ఇంకొకటి వుంటుందని తెలియదు. దాంపత్యజీవితములో ఎన్నో విషయాలను చొప్పించవచ్చును. మనవాళ్ళు మాట్లాడే సంభాషణలు చక్కగా వుంటాయి. నాకు కథాసాహిత్యం విషయం తెలియదు. ఎల్లా వ్రాశావు అంటే చెప్పలేను. దాంపత్యజీవితములో పోట్లాటలు మోటారోజల్లో కొంచెము ఎక్కువగా వుంటాయనీ తరువాత సర్దుకుంటారని నేను భ్రమంచానికి చెప్పాను. కాని దానిని గుర్తించలేదనుకోండి!!

శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రి నేడు విపరీతముగా పెరుగుతున్న గ్రంథ చౌర్యమును తీవ్రముగా విమర్శించి ఇది దుష్టమని రచయితలు గుర్తించాలని అన్నారు. మన జీవిత విధానాలకు ఆదర్శాలకు సంబంధములేని ఇంగ్లీషు సినిమాలను చూచి కథలు వ్రాస్తున్నారన్నారు. ఈ కృత్రిమ జీవితము పనికిరాదన్నారు. స్వాతంత్ర్య పోరాటము దేశవిభజనరోజుల్లో జరిగిన ఘోరాలు, ప్రపంచయుద్ధములాంటి నిజంగా కదిలించే విషయాలతో కవులు వ్రాయడములేదని అల్లాంటి కథలు రావాలని కోరారు.

శ్రీ నోరి నరసింహశాస్త్రి ప్రపంచంలో ఏ భాషానవలకు మన తెలుగు నవలలు తీసిపోవని 'నవలాంతం సాహిత్యం' అన్నారు. చారిత్రిక నవలలు వ్రాసేవారు అనాటి చరిత్రను కృష్ణంగా ఆకళింపుచేసుకోవాలని చెప్పారు.

"చదువుకున్న సంస్కారము మనల్ని ముందుకు నెట్టుతూవుంటే సమాజములోని సంస్కారము వెనక్కు లాగుతోందనీ, రచయితలు సమాజ విజ్ఞానశాస్త్రము అభ్యసించాలని శ్రీ మహీధర రామ మోహనరావు అన్నారు.

శ్రీ ఉష శ్రీ ప్రసంగిస్తూ చైనా దురాక్రమణపై ప్రబోధ గేయాలు వ్రాయడమే లేదని రచయితలను నిందించవలసిన పనిలేదని విమర్శ చేసేవారు గత 15 ఏళ్లలోను రచయితలకు ఏమి చేశారో ఆలోచించుకోవాలని అన్నారు. అయితే జాతి నిర్మాణములో వుండకుండా రచయితలు బాధ్యత వహించాలన్నారు.

శ్రీ గిడుగు సీతాపతి ఇలా చెప్పారు: "కథలు లేనిదేశము కనిపించదు. ఆదిమవాసులకు కూడా కథలు వున్నాయి. నవలలు ఇటీవల వచ్చాయి. పూర్వము నోట్లుపలె వుండే కథలు పోయి చమత్కారముగా చెపితే ఆనందిస్తారనే భావముతో నేడు కథలు వ్రాస్తున్నారు. చిన్నపిల్లల కథలను ఆడవాళ్లు బాగా వ్రాస్తున్నారు. కుటుంబంతో అనుబంధము, ఆ చమత్కారము వారికి బాగా తెలియడమే ఇందుకు కారణము. ఇటీవల పత్రికలలో వస్తున్న కథలు చాలా బాగుంటున్నాయి. నవల ఇంగ్లీషు వాసనవల్ల వచ్చింది."

"టెల్‌స్టార్" పునర్జన్మ

న్యూయార్కు, జనవరి 4: టెల్‌స్టార్ ఉపగ్రహం నేడు జయప్రదంగా మొట్టమొదటి "ట్రాన్స్-అట్లాంటిక్ టెలికాస్ట్"ను ప్రసారంచేసింది. 43లోజల క్రితమే ఇదిపూర్తిగా నిరుపయోగమైనది. కాని తిరిగి దానికి అమెరికన్ శాస్త్రవేత్తలు విద్యుచ్ఛక్తి "శస్త్రచికిత్స" ద్వారా జీవంపోశారు. న్యూయార్కు టెలిఫోనుల గోష్ఠిలో పాల్గొన్నవారు దూరదర్శనుల ద్వారా ఈ చిత్రాలను చూడగలిగారు. ఇంగ్లండులోని గూబిలీడవున్స్ నుంచి, ఫ్రాన్సులోని ప్లమోర్ - బోడోనుంచి వచ్చిన ధ్వని సంకేతాలను కూడా గమనించారు.

మరో బాండుంగ్ సమావేశం

ఇండొనీషియా సూచనకు సింహళం అంగీకృతి

కొలంబో, జనవరి 4: మరో బాండుంగ్ సమావేశం జరపాలన్న ఇండొనీషియా సూచనను సింహళం ఆమోదించినట్లు ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు పేర్కొంటున్నారు.

సమావేశం జరగడం విషయమేగాక, అసలు ఆ సమావేశాన్ని జరపించడంలో తమతో కలిసి పని చేయవలసిందని ఇండొనీషియా విదేశాంగ మంత్రి సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావోను అర్థించినట్లు గూడా తెలుస్తున్నది.

కొలంబోలో ఆరురాజ్యాల సభ జరిగిన సందర్భంలో ఈ విషయమై ఈ ఉభయదేశాలు సంతనాలు జరుపుతున్నట్లు అభిజ్ఞులు చెబుతున్నారు.

ఇప్పుడు పెకింగ్‌లో ఈ బాండుంగ్ సభపై తిరిగి శ్రీమతి సిరిమావో, శ్రీ సుబాంద్రియోలు చర్చించగలరని తెలుస్తున్నది.

పాశ్చాత్యులపై సిరిమావో విమర్శ

శ్రీలంక ప్రముఖపత్రిక ప్రతి విమర్శ

కొలంబో, జనవరి 5: శ్రీలంక ప్రధాని సిరిమావో పెకింగ్‌లో పాశ్చాత్యదేశాలను 'దోపిడీ తృష్ణ' గలవిగా అభివర్ణించటం చాలా అనుచితమని 'టైమ్స్ ఆఫ్ సిలోన్' పత్రిక నేడు విమర్శించింది.

శ్రీలంక స్వతంత్రంఅయిన నాటినుంచీ సద్భావం చూపటము, సమధిక ఆర్థిక, ద్రవ్య సహాయం చేయటమూతప్ప మరేమీ చేయని దేశాలను ఈ విధంగా విమర్శించటం ఈ దేశపు ప్రధాని చేయవలసినపని కాదని ఆపత్రిక వ్రాసింది. ప్రశ్నోత్తర యుద్ధంలో ఏకాటమిత్రి చెందనట్లు చెప్పకొనే శ్రీలంక, ప్రధాన ఈ మాటలు అన్నంతర్వాతకూడా, ఆవిధానాన్ని అనుసరిస్తున్నట్లేనా? అని ఆపత్రిక ప్రశ్నించింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల నిర్వహణ

ఒకేవిధంగా వుండేట్లు చూడటానికి నిబంధనావళి: సిండికేట్ నిర్ణయం

(స్వకీయ విలేఖరి) విశాఖపట్నం, జనవరి 5:

ఆంధ్ర విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల నిర్వహణకు ఒక నిబంధనావళిని రూపొందించుటకు విశ్వవిద్యాలయం సిండికేట్ నిన్నటి సమావేశంలో తీర్మానించింది.

కళాశాలల పరిపాలనా నిర్వహణ ఒకేవిధంగా వుండేట్లు చూసేందుకై ఈ నిబంధనావళిని తయారుచేయదలచారు. విశ్వవిద్యాలయం న్యాయసలహాదారుగావున్న న్యాయశాస్త్ర కళాశాల ప్రిన్సిపాల్ ఈ నిబంధనావళిని తయారుచేస్తారు. తరువాత ఆమోదార్థం విశ్వవిద్యాలయం సెనేట్ ముందుంచబడుతుంది. ఈనిబంధనావళిని అనుబంధ కళాశాలలన్నీ ఆమోదించేట్లు చూడాలనికూడా ప్రతిపాదించబడినది.

సిండికేట్ చేసిన ఈ తీర్మానమువల్ల, కాలేజీల పాలనానిర్వహణ విషయములో ఉపాధ్యాయులు కళాశాలల సర్వసభ్య సంఘా (జనరల్ బాడీ) లలో సభ్యులు కావటాన్ని నిషేధిస్తూ యింతకుముందు సిండికేట్‌చేసిన తీర్మానంను అమలు చేయకుండా అనామత్తులోవుంచినట్లయింది.

వెనుకటి తీర్మానమును అమలు జరిపితే, సాధ్యమైనంత జనరల్‌బాడీ సభ్యుడయ్యే నొక్కానను పోగొట్టడంలో విశ్వవిద్యాలయమే న్యాయసంబంధమైన చిక్కులను ఎదుర్కోవలసి వస్తుందని చెప్పబడుతున్నది.

"సాయుధ చర్యకాదు; చర్చలు కావాలి"

చౌఎన్‌లై ధోరణి

హాంగ్‌కాంగ్, జనవరి 4: భారత్-చైనా సరిహద్దు వివాదం సంప్రతింపులద్వారానే పరిష్కారం కావాలిగాని, బలప్రయోగంద్వారా జరగకూడదని చైనా ప్రధాని చౌఎన్‌లై నిన్న విస్పష్టం చేసినట్లు నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే తన (చౌ) గౌరవార్థం జరిపిన విందులో శ్రీ చౌ-ఎన్-లై ప్రసంగిస్తూ కొలంబోలో ఇటీవల సభజరిపిన ఆసియా-ఆఫ్రికారాజ్యాల నాయకులుకూడా ఇదే అభిప్రాయం కలిగివున్నారని, ఆసియా-ఆఫ్రికా సమైక్యతను పెన్నిధిగాయెంచి సామ్రాజ్యవాదులు చేయిపెట్టకుండా కాపాడాలని వారు ఆశిస్తున్నారనీ వాక్రుచ్చారు.

ప్రతి రంగంలో కలిసికట్టుగా పనిచేయుట అవసరం

గవర్నర్ ఉద్బోధ: విజయనగర బాలభట శిబిరభవనానికి ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

విజయనగరం, జనవరి 4: చైనా దాడివల్ల ఏర్పడిన క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్న యీ సమయంలో ప్రతి రంగంలోను ప్రజలు కలిసికట్టుగా కృషిచేయడం అవసరమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ నగేష్ పర్కొనక్కాణించారు.

ఇక్కడ నూతనంగా నిర్మించిన భారత బాలభటులు, గైడ్ల మకాం భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ, బాలభటులు కలిసికట్టుగా పనిచేసే భావాన్ని అలవరచుకోవాలని, అలాంటి భావము ప్రతిరంగంలోను విజయకారణ మవుతుందని గవర్నర్ చెప్పారు.

అంతకుముందు, స్కౌట్స్ రాష్ట్ర కమిషనరు శ్రీ ఎస్. ఎం. పి. నాళ్వీ గవర్నర్‌కు స్వాగతం చెబుతూ, ఆంధ్ర ప్రదేశ్‌లో యిలాంటి 'మకాం భవనాలు' మూడింటి నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రు. 1 లక్ష 20 వేలు యిచ్చిందని, వాటిలో యిది ఒకటనీ, యిక్కడ ప్రథమశ్రేణి బాలభటులకు శిక్షణ యివ్వబడుతుందని చెప్పారు. భారత్ 'స్కౌట్స్-గైడ్స్' జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పి. మాధవవర్మ గవర్నర్‌కు స్వాగత పత్రం సమర్పించారు.

ఆ తరువాత జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. రత్నం, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ హనుమంతనాయుడు వెంటరాగా, గవర్నర్ శ్రీ నగేష్‌కు శిబిరాన్నంతటిని అసిస్టెంట్ కమిషనర్ శ్రీ పి. ఎల్. నారాయణ చూపించారు. మహారాజా కళాశాల ప్రిన్సిపాల్ డా॥ రావ్‌లాల్ వందన సమర్పణ చేశారు.

హిందీ ప్రచారసభ రజతోత్సవాలు వాయిదా

హైదరాబాదు, డిశంబరు 31: ఇటీవల హిందీ ప్రచారసభ కార్యకారిణీ సమితివారు రజత జయంతి సమితివారు సమావేశమై 1963 జనవరి నెలలో జరుగవలసిన రజత జయంతి మహోత్సవము ను ప్రస్తుత దేశపరిస్థితులను పురస్కరించుకుని 1963 మే నెలలో జరుపుటకు నిశ్చయించారు.

అడ్వాన్సు పొందండి

300, 600 లేదా 1200రూ॥, 50న.పై. రూ॥1 లేక 2 రూ॥వచ్చిన ప్రతిరోజూ, తెండుమొండుతో తిరిగి చెల్లించుచుపడ్డతాపై పొందండి. ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయండి.

SUJATA (Pri) LTD., 40). Qutab Road Delhi.

డాక్టర్ వృత్తి చేయండి!



నిరుద్యోగంలో ఇంటలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి పదివి, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం.

INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

అమ్మకము ప్రకటన

ఈ క్రింద వివరించిన యెలెక్ట్రికిటీ మోటార్లు, ఎస్పెల్లర్లు, బాయిలర్లు అమ్మకమునకుసిద్ధముగా వున్నవి: కావలసినవారు, కర్నూలురైల్వే స్టేషను రోడ్డులో ఉండే శ్రీరామవెంకటేశ్వర జిన్నింగు అండ్ కాటన్ ప్రెస్సు ఆయిల్ మిల్స్‌లో ఉదయం 8 మొదలు సాయంత్రం 6 గం.వరకు తనిఖీచేయవచ్చును.

1. ఎలెక్ట్రిక్ మోటార్లు	5
2. పత్తిజిన్నులు	10
3. కాటను ప్రెస్సు	1
4. డికార్టికేటరు	1
5. బాయిలర్లు	2
6. స్టీముయింజనులు	2
7. నూనె ఎస్పెల్లర్లు	5

స్టేషన్‌రోడ్, కర్నూలు. } సి. హెచ్. శేషగిరిరావు, మేనేజరు,

'అనాసిన్' నొప్పి నివారణకు చాలా మంచిది



ఎందుకనగా అది నాలుగువిధాల చర్యజరుపును

2 బిళ్లలు ధర 13 న.పై. మాత్రమే

Registered User: GEOFFREY MANNERS & CO. LTD.

మీ శిరోజములను ఎలా అలంకరించుకొన్నాస్వస్తిక్ పెర్ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్ వాడితే వాటికి క్రొత్త శోభ చేకూరుతుంది ఇప్పుడు సొగసైన క్రొత్త రకపు సీసాలో లభిస్తోంది!

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్

నాణ్యమైన అల్యూమినియం వంట పాత్రలను తయారుచేయువారు



ఎల్లప్పుడూ దేవిదయాల్స్ సరకులనే కొనాలనండి

మార్కుగల అల్యూమినియం పలచుములు నాణ్యతకు, రక్షణకు పేరుగాంచినవి

DMI దేవిదయాల్స్ పరిశ్రమలో ఎక్కువ ప్రగతికి పాటుపడుతున్నారు

దేవిదయాల్స్ మెటల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
ఈ క్రింది వారికి సోల్ సెల్లింగ్ ఏజెంట్లు
దేవిదయాల్ మెటల్ ఇండస్ట్రీస్
రేట్రోక్, దాదాభాయి, బొంబాయి-10.
టెలిగ్రామ్స్: ఉంటెర్
ఫోన్: 73571, 73695, 79213.

TEL SISTA'S DMI-11

రక్షణనిధికి 11 వేలు ఎక్కువగా సేకరిణ

నరసంపేట పంచాయతీ సమితి ముందంజ

(స్వకీయ విలేఖరి)

వరంగల్, జనవరి 3 : నరసంపేట పంచాయతీ సమితి, తన భాగానికి నిర్ణయించిన జాతీయ రక్షణ నిధి మొత్తాన్ని సేకరించడమేగాక, ఎక్కువగా రు. 11 వేలు వసూలు చేసింది. ఈ పంచాయతీ సమితి ప్రాంతం జనాభాలో గిరిజనులైన గోండులు, కోయవాళ్ళు ఎక్కువ. 1961 జనాభా లెక్కల ప్రకారం యీ సమితి జనాభా 70 వేలు. రక్షణ నిధికి యీ సమితి రు. 81042లు 300 గ్రాముల బంగారం సేకరించగల్గింది. అప్పయ్య అనే ఒక అంధుడు, మూడేండ్లుగా దాచుకున్న డబ్బు రు. 150 లూ రక్షణ నిధికి యివ్వనేశాడు. కార్మికుడైన బుచ్చయ్య రు. 216, అల్లా రామక్క రు. 116, ఎట్టి సాయన్న రు. 116 లు రక్షణ నిధికి విరాళంగా యిచ్చారు.

జొన్నలకు మొక్క జొన్నకు మేలిరకం విత్తనాలు

రెండుకోట్ల ఖర్చు షేరాలు

బొంబాయి, జనవరి 4 : జొన్న, మొక్కజొన్న బాగా పండడానికి, తెగుళ్ళమూలంగా నశించకుండా వుండేట్లు, మేలురకం విత్తులను వ్యవసాయదారులకు సరఫరాచేసే నిమిత్తం భారతప్రభుత్వం వచ్చే రెండు నెలలలో రు. 2 కోట్ల పెట్టుబడితో ఒక విత్తుల సప్లయి సంస్థను నెలకొల్పనున్నది.

అమెరికన్ రాక్ ఫెల్లర్ నిధి సహకారంతో ఇది ఏర్పాటవుతున్నది. ఈ కార్యక్రమాని కవసరమయ్యే విదేశీ ద్రవ్య ఖర్చులను సమకూర్చడానికి ఈ సంస్థ అంగీకరించింది. రూపాయి పెట్టుబడి అంతా భారత ప్రభుత్వం సమకూరుస్తుంది.

కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ ఈ సంస్థ లక్ష్యాలను వివేఖరుల గోష్ఠిలో వివరిస్తూ వరి, గోధుమ సాగుకు అమలుజరిపే సాంద్రపథకం వలెనే ఇదికూడా అమలు జరుగగలదని తెలిపారు.

"ఈ రెండు పంటలకింద అదనంగా భూమిని సాగుచేయించబోము. మేలురకం విత్తనాలమ రైతులకందిస్తే ఉన్న భూమిలోనే వరంట పాలుగెడురెట్లు అధికం చేయవచ్చు. కొలంబియా, మెక్సికోలలో ఈ కార్యక్రమం పరిపాటి విజయవంతమయినది."

"ప్రారంభంలో కొన్ని క్షేత్రాలను ఈ సంస్థ నెలకొల్పుతుంది. వాటిల్లో మేలురకం మొక్కజొన్న విత్తనాలు తయారవుతాయి. క్రమంగా జొన్నపంటకుకూడా ఇది విస్తరింపజేస్తాం."

"అమెరికన్ రైతు యువకులు ఈ దేశం వచ్చి వివిధ ప్రయోగాత్మక పథకాల అమలులోను పాల్గొంటారు. ఆధునిక వ్యవసాయపద్ధతులను వివరిస్తారు"అని శ్రీ పాటిల్ చెప్పారు.



ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రక్షణనిధి వసూలుకుగాను గుంటూరులో పర్యటించినప్పుడు కుమారి చేబ్రోలు భారతి (శ్రీ హనుమయ్యగారి కుమార్తె) చేతిగాజులు, చెవికమ్మలు, ముక్కుపుడకలు తీసి రక్షణ నిధికిగాను ముఖ్యమంత్రికి సమర్పించినప్పుడు తీసిన ఫొటో.

ఖమ్మం తాలూకాలో కమ్యూనిస్టుల రాజీనామాలు

పార్టీ దేశద్రోహ విధానాలకు నిరసన

(స్వకీయ విలేఖ)

ఖమ్మం, జనవరి 1: ఖమ్మంతాలూకా పశ్చిమప్రాంతంలో కమ్యూనిస్టుపార్టీకి,వెన్నెముకలుగా పనిచేస్తున్న కార్యకర్తలు రాజీనామాలు ఇస్తుండడంతో ఈ తాలూకాలో పార్టీ శిథిలావస్థకు వస్తోంది.

ఇప్పటికి పదిహేను సంవత్సరాలనుండీ ఈ ప్రాంతంలో ప్రముఖపార్టీ కార్యకర్తగా పనిచేస్తున్న వెంకటాయపాలెం గ్రామవాస్తవ్యులు శ్రీ కమ్మ బాలయ్య, మొన్న పార్టీ సభ్యతానిచ్చి రాజీనామాఇస్తూ కమ్యూనిస్టుల దేశద్రోహకర విధానాలను సంపూర్ణంగా నిరసించారు. కమ్యూనిస్టుపార్టీ జాతీయ దృక్పథం శంకాస్పదమైనదని వారు తమ రాజీనామాలో తెలిపారు. తమకు కాంగ్రెస్‌లో సభ్యత్వం యిస్తించవలసిందిగా కోరుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు విజ్ఞప్తిచేశారు.

వీరితోపాటుగా, ఇప్పటికి మూడు సంవత్సరాలనుండి పార్టీ సభ్యులుగా కార్యకర్తలుగా పనిచేస్తున్న శ్రీ గుర్రం రామయ్యగారు కూడా ఇదేవిధంగా పార్టీ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు. మరొక ప్రముఖ కార్యకర్త శ్రీ బొడ్డుపల్లి పుల్లయ్య. పార్టీతో తమకుగత సంబంధాలను పూర్తిగా తెగదెంపులు చేసుకున్నారు: (స్వ. వి.)

మైసూరు ప్రభుత్వం సహకారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కొండాజీ బసవ్ అధ్వర్యంలో, మైసూరు రాష్ట్రంనుండి, పంచాయతీరాజ్యవిధాన పరిశీలన నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌కు విచ్చేసిన పరిశీలక బృందం సభ్యులు జిల్లాపర్యటన నిమిత్తం విచ్చేశారు. ఖమ్మం జిల్లాకలెక్టర్ శ్రీ అసదుల్లా సయీద్, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జె. వెంగళరావు తదితర ప్రముఖులు స్వాగతం ఇచ్చారు. పరిశీలక బృందంలో శ్రీ కె. బసవ్‌తోపాటుగా శాసన సభ్యులు శ్రీ ఎం. ఆర్. పాటిల్, శ్రీ వి. మాసియప్ప,శ్రీ ఆర్.బదరీనారాయణ్ ,శ్రీ కుప్పేరరావు, శ్రీ మల్లప్ప కొల్లూర్, బెల్గాం డివిజనల్ కమీషనర్ శ్రీ జి. వి. కె. రావు వున్నారు. ఈ పరిశీలక సంఘం కార్యదర్శిగా వున్న మైసూర్ రాష్ట్ర డిప్యూటీ డెవలప్‌మెంట్ కమీషనర్ శ్రీ యస్. రామనాథం, ప్రచారశాఖ సహాయాధికారి శ్రీ సుబ్బరాయయ్యకూడావీరితో వున్నారు.

జిల్లాకలెక్టరు, జిల్లా పరిషత్తు అధ్యక్షులూ, వివిధశాఖల జిల్లా అధికారులూ, పాల్గొన్న సమావేశంలో పరిశీలక బృందం సభ్యులు ప్రసంగించారు. పంచాయితీ రాజ్య విధానం జిల్లాలో అమలు జరుగుతున్నతీరు తెన్నులను గురించి, చాలాసేపు చర్చలుజరిగినవి.

పంచాయతీరాజ్య విధానంలో విప్లవాత్మకమైన మరికొన్ని మార్పులు జరగడానికి మరికొంతకాలం కావలసివుంటుందని చైర్మన్ శ్రీ వెంగళరావు అన్నారు. శ్రీ వెంగళరావు పరిశీలక బృందం వారికి తమ అనుభవాలను వివరిస్తూ, కొన్ని ప్రశ్నలకు సమాధానంగా, "పరిషత్తు సాయా సంఘాలకు కలెక్టరు అధ్యక్షులుగా వుండటం, ప్రభుత్వకార్యక్రమాలకు చాలా అసౌకర్యంగా వుంటున్నది" అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ యంత్రాంగం అంతటిమీదా, జిల్లాపరిషత్తు ఆధిపత్యం యేర్పడాన్నది మరికొంతకాలం తరవాత జరుగుతుందని తాము అశిస్తున్నామన్నారు. గ్రామ పంచాయతీల ఎన్నికలలో రాజకీయపక్షాలు పాల్గొనడాన్ని నిషేధిస్తే, గ్రామాలలో యేర్పడే రాజకీయ కక్షలూ, ముఠాతగాదాలూ, చాలావరకు నశించి, పంచాయితీ రాజ్యపథకం మూలాశయం చక్కగా నెరవేరుతుందనిపిస్తుందని అభిప్రాయం వెలువరించారు.

పరిశీలక బృందం అధ్యక్షులు శ్రీ బసవ్ మాట్లాడుతూ, జిల్లాలో పంచాయితీ రాజ్య పథకం అమలు జరుగుతున్న తీరు తెన్నులనూ, అధికార, అనధికారుల మధ్యనగల సహకార భావాన్ని సంపూర్ణంగా ప్రశంసించారు.

పరిశీలకబృందం సక్సెస్, కార్యదర్శి సభ్యులు శ్రీ రామనాథం కృతజ్ఞత లర్పించారు. ఖమ్మంజిల్లా పరిషత్తు వక్సెస్, కార్యదర్శి శ్రీ జి. రంగారెడ్డి కృతజ్ఞతాభి వందనలు సమర్పించారు. అనంతరం పరిశీలకబృందంవారు, కల్లూరు సమితి ప్రాంతంలోగల 'కిస్టారం' గ్రామాన్ని దర్శించారు.

రు. 21001 నగదు, 2 బంగారు ఉంగరాలు

నాగార్జునసాగర్ డాం వారి విరాళం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3 : నాగార్జున సాగర్‌డాం సంస్థ తరపున ప్రధాన ఇంజనీరు శ్రీ జఫర్ అలీ రక్షణనిధికిగాను నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డికి జనవరి 1 వ తేదీన రు. 21001 నగదును, రెండు బంగారు ఉంగరాలను సమర్పించారు. ఇదివరలో ఈ సంస్థ రు. 1,00,001 లు, 143 గ్రాముల బంగారాన్ని సమర్పించింది.

పురపాలకసంఘాల బడ్జెట్ సమావేశాలు

బాపట్ల, జనవరి 2: బాపట్ల పురపాలక సంఘం ఛైర్మన్ శ్రీ కారుమూరు భావనారాయణ అధ్యక్షతన జరిపిన ప్రత్యేక సమావేశంలో నూతన సంవత్సర బడ్జెటును ఆమోదించింది. నిర్మాణంలోవున్న హైస్కూలు భవనానికి అర్జా పదివేల రూపాయలు, రోడ్లకు తారు చేయుటకు రు 66 వేలు, తదితర కార్యాలకు పురికొంత సొమ్ము కేటాయించారు.

గత సంవత్సరం లోటుతో కలుపుకొని రు 1½ లక్షల లోటులో 1963-64 బడ్జెటును ఆమోదించారు. (స్వ. వి:)

గుడివాడ పురపాలకసంఘం

గుడివాడ, జనవరి 1 : గుడివాడ పురపాలక సంఘ సాధారణ సమావేశం చైర్మన్ శ్రీ కోగంటి రాజబాబయ్య అధ్యక్షతను జరిగింది. ప్రాథమిక విద్య 62-63 సవరణ బడ్జెటు, 63-64 బడ్జెటు అంచనా, జనరల్‌ఫండ్స్ తాలూకు 62-63 సవరింపబడిన అంచనా ఆమోదించారు.

గుడివాడ-కంకిపాడురోడ్డు కలియుటకు వెళ్లేరోడ్డుకు శ్రీ అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యంవీధి అని పేరు పెట్టాలని కౌన్సిలర్ శ్రీమతి వల్లభనేని కమలమ్మ ప్రతిపాదించారు. దానిపై జరిగిన చర్చలో శ్రీ బోయిన అయ్యప్ప, శ్రీ త్రిపురనేని శివప్రసాద్, శ్రీ యస్. యస్. ఆర్. ఆంజనేయశాస్త్రి పాల్గొన్నారు. ఓటుకుపెట్టగా తీర్మానం వీగిపోయింది.

సమావేశ ప్రారంభంలో మాజీ ఛైర్మన్ శ్రీ యం. వి. యస్. బ్రహ్మానందం చిత్రపటాన్ని శ్రీకోగంటి రాజబాబయ్య ఆవిష్కరించారు. కౌన్సిలర్ శ్రీ విస్సంశెట్టి కేశవరావు మాజీఛైర్మన్‌ను స్తుతిస్తూ సంతాపం చదివారు. (స్వ. వి.)

కాకినాడ పురపాలక సంఘం

కాకినాడ, జనవరి 4 : ఛైర్మన్ శ్రీ సుంకర అప్పారావు అధ్యక్షతను జరిగిన పురపాలక సంఘ సమావేశాన్ని వాయిదా వేయాలంటూ ప్రతిపక్ష సభ్యులు చేసిన ప్రతిపాదనను అధిక సంఖ్యాకులు త్రోసివుచ్చారు.

సమావేశంలో వివిధ విషయాంపై శ్రీయుతులు సి. వి. కె. రావు, బెండా అప్పారావు, సి. వి. కె. రావు ప్రశ్నించారు.

వివిధ కార్యాల నిర్వహణకు సుమారు రు 20,000 లు మంజూరు చేయబడ్డాయి. (స్వ. వి.)

నరసరావుపేట

నరసరావుపేట, జనవరి 1 : నరసరావుపేట పురపాలక సంఘ ప్రత్యేక సమావేశంలో కమీషనర్ శ్రీ యం. యస్. వరప్రసాద్ రావుచే తయారుచేయబడిన 1963-64 పురపాలక సంఘపు బడ్జెటుమ ఏకగ్రీవంగా ఆమోదించడమైనది. సమావేశానికి ఛైర్మన్ శ్రీ యం. వి. ఆర్. కె. కొండంరావు బహాదూరు అధ్యక్షత వహించారు. (స్వ. వి.)

ఆహ్లాదకరమైన చల్లని తాజాతనానికి
కోల్గేట్ మెంథాలేటెడ్ షేవింగ్ క్రీంతో
నిత్యం గడ్డం గీసుకొనండి!

మంచి హోదాకూ, హుందాతనానికీ, కోల్గేట్ మెంథాలేటెడ్ షేవింగ్ క్రీం వింత శోభ సమకూరుస్తుంది.
మెంథాల్ కలియడం మూలంగా, కోల్గేట్ యొక్క చల్లని మిగడలాంటి నురుగు, గడ్డాన్ని మెత్తగాచేసి, నున్నగా గడ్డంగీసుకొనడానికి అనువుగా చర్మాన్ని సిద్ధపరుస్తుంది.
కేవలం కోల్గేట్ మాత్రమే, అహ్లాదకరమైన, చల్లని, తాజాతనాన్నీ, నున్నని గడ్డాన్ని మీకు యివ్వగలదు.

సరింత పొదుపు కోసం— గడ్డంగీసుకొనడంలో పొదుపుకు కోల్గేట్ షేవింగ్ స్టిక్ ప్రవేశపెట్టబడింది.

CHB.G.S.TEL.

స్కూల్ ఫైనల్ ముగిసేవరకు స్త్రీలకు ఉచిత విద్యాబోధన

రాష్ట్ర స్త్రీ విద్యామండలి సిఫార్సులు: ఉపాధ్యాయినులకు ఉచితంగా గృహవసతి

(స్వకీయ విలేఖరి)

నరసాపురం, జనవరి 5 : స్త్రీలలో విద్యావ్యాప్తిని పెంపొందించేందుకు, స్త్రీలకు స్కూల్‌ఫైనల్ ముగిసేవరకు ఉచిత విద్యాబోధన సౌకర్యం కల్పించాలని, గ్రామాలలో పనిచేసే ఉపాధ్యాయినులకు ఉచితంగా నివాస వసతులు ఏర్పాటుచేయాలని, భార్యాభర్తలు యిరువురు ఒకేచోట పనిచేయ నివ్వాలని, ఉపాధ్యాయినులకు హెచ్చుస్థాయి ఇంక్రిమెంట్లు యివ్వాలని స్త్రీ విద్యామండలి సిఫార్సు చేసిందని, ఆంధ్రప్రదేశ్ స్త్రీ విద్యామండలి అధ్యక్షురాలు శ్రీమతి అమ్మన్నరాజా ఈ మధ్య యిర్కడ చెప్పారు.

ఇక్కడ జరిగిన 'విద్యాసదస్సు'లో ఉపన్యసిస్తూ, తృతీయప్రణాళికలో స్త్రీవిద్యకు రు. 25 లక్షలు మాత్రం కేటాయించబడినదని, యిది చాలా చిన్నమొత్తమని, గనుక స్కూలుకువెళ్లే ఆడపిల్లలకు పుస్తకాలు, దుస్తులు వగైరా సమకూర్చేందుకు ప్రజలమండ విరాళాలు సేకరించాలని ఆమె అన్నారు.

సభకు డి. లక్ష్మీబాయమ్మ (ఎం.ఎల్.సి.) అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. మల్లికార్జునుడు, ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. గోపాలస్వామి శ్రీమతి అమ్మన్నరాజాకు స్వాగతం చెప్పారు. జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ, పెనుండరీ పాఠశాలల్లో బాలబాలికలకు ప్రత్యేకంగా మూత్రవిసర్జన దొడ్లు, విశ్రాంతిగదులు ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని నొక్కి వక్కాణించారు. నరసాపురం పంచాయతీసమితి అధ్యక్షుడు, తదితరులు కొన్ని సూచనలు చేశారు.

ఆతరువాత శ్రీ పి. రేపావతారం అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీమతి అమ్మన్నరాజా ఉపన్యసిస్తూ, రక్షణనిధికి విరాళ మివ్వవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శ్రీ ఎ. మల్లికార్జునుడు వందన సమర్పణచేశారు.

వి. సీతారామలక్ష్మి, కె. వి. ఉమాసుందరి, బి. ఇందిరగార్లు (విద్యార్థినులు) తమ చెవి దుద్దులను రక్షణనిధికి విరాళంగా యిచ్చారు.

శ్రీ కొలచలమ కృష్ణసోమయాజి కాలధర్మం

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జనవరి 2 : ప్రఖ్యాత సంస్కృత విద్వాంసులు కొంతకాలం హిందూ కాలేజి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ కొలచలమ కృష్ణసోమయాజిగారు తమ 74 వ సంవత్సరమున గుంటూరు పట్టాభిపురంలో తమ స్వగృహంలో మరణించారు. వారికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

శ్రీ కృష్ణసోమయాజిగారు ప్రభుత్వంలో అనంతపురంలో ప్రభుత్వోద్యోగంలో ప్రవేశించి మహాత్మాగాంధి పిలుపునందుకొని సహాయ నిరాకరణోద్యమంలో తమ ఉద్యోగానికి రాజీనామా నిచ్చారు. తరువాత గుంటూరు హిందూకాలేజి హైస్కూలులో ఉపాధ్యాయులుగా చేరి ప్రధాధ్యాయులై పదవి విరమించారు.

1935 సంవత్సరంలోనే మల్లినాథ గురుకుల వేదశాస్త్ర పాఠశాలను నిర్వహించారు. అందరికీ అర్థమయ్యే సులభశైలిలో సంస్కృత గ్రంథములు రచించవలెనని తలంపుతో 'సర్వజన సంస్కృత మాల' అన్న పేరు లో కొన్ని సంస్కృత గ్రంథముల రచించారు. టాల్‌స్టాయి వ్రాసిన "ఎస్పార్క్ నెగ్లెక్టెడ్, బరస్ట్ ఇ హౌస్" అను కథను సంస్కృతంలో అనువదించారు. బాల బాలికలకు 16 సంవత్సరములలోపల సంస్కృతభాషనేర్చి తరువాత మెట్రిక్యులేషన్‌కు తర్ఫీదు చేయు ప్రణాళికతో ఒక పాఠశాలను స్థాపించుటకు నిర్ణయించి అందులకు తమ ఆస్తిలో రు 10,000/లు కేటాయించారు.

ఒకమాసం లోపలనిండుట కుక్కు కలిగింది. తత్ఫలితంగానే జబ్బుచేసి మృత్యువాత పడవలసింది.

ఒకపిదప ఒకటిగా రాష్ట్రంలో మరికొన్ని ప్రాజెక్టులు

బోధన్‌లో ముఖ్యమంత్రి వెల్లడి: చెరుకు రైతులచే రక్షణ నిధికి 4 లక్షల సమర్పణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 5: ఒకదాని తర్వాత ఒకటిగా ప్రభుత్వం మరికొన్ని ప్రాజెక్టు లనుగూడ నిర్మిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మొన్న గురువారంనాడు బోధన్‌లో మాట్లాడుతూ వెల్లడి చేశారు.

బోధన్‌లో చెరుకు రైతుల సంఘంవారు రక్షణ నిధికిగాను ముఖ్యమంత్రికి 4 లక్షల రూపాయలు చెక్కుద్వారా అందజేశారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రణాళికల మంత్రి శ్రీ చెన్నారెడ్డి, పరిశ్రమల మంత్రి డా॥ లక్ష్మీనరసయ్యగూడా ముఖ్య మంత్రితో వచ్చారు. వారుగూడా సభలో మాట్లాడారు.

రక్షణనిధికి ఇచ్చిన నాలుగులక్షల రూపాయల చెక్కును రైతుసంఘం తరఫున వృద్ధరైతు శ్రీ జల్లాసాయిరెడ్డి ఒక వెండి పళ్లెంలో పెట్టి ముఖ్యమంత్రికి సమర్పించారు. ఆ పళ్లెమును డా॥ చెన్నారెడ్డి వేలు వేశారు.పాటలో అది ఒక 6 వేల రూపాయలు తెచ్చింది.నిజామాబాదు హస్తప్పుడు శ్రీ లక్ష్మీరెడ్ దానిని పాటలో కొన్నారు.

పిర్జాపల్లి రైతులు 3600 రూపాయలు నిలువచేసే పంటను రక్షణనిధికింద ముఖ్యమంత్రికి సమర్పించారు.

నాల్గులక్షల రూపాయల విరాళం రక్షణనిధికి వచ్చినందుకు ముఖ్యమంత్రి రైతులను అభినందించారు. ఇది మొదటి వాయిదా విరాళమని, ఇంకా ఇట్టి విరాళాలనే రైతులు ఇవ్వగలరని ఆశిస్తున్నానని గూడా ఆయన అన్నారు.

ఇటీవలపూర్వమే నైజాం సంచదార ఫ్యాక్టరీ కార్మికులు ఇంతటి విరాళాన్ని ఇచ్చారు. వారిని గూడా ఈ సందర్భంలో ముఖ్యమంత్రి స్మరించారు.

ముఖ్యమంత్రి ఈ సందర్భంలో ఇంకా ఇట్లా ప్రసంగించారు.

"రాష్ట్రంలో రక్షణనిధికి విరాళాలు ఇవ్వడానికి పీడలు ముందుకువచ్చినట్లు ధనికులు ముందుకు రావడంలేదు. నైజాముగారు ఇచ్చిన మొత్తంకంటే కార్మికులు నిస్వార్థంగా రెట్టింపు మొత్తాన్ని ఇచ్చారు. నిజం ఆలోచిస్తే దేశం యొక్క భవిష్యత్తు రైతులచేతుల్లోను, కార్మికుల చేతుల్లోనుంది. అంతేగాని పెట్టుబడి దారులచేతుల్లో లేదు. రైతులు, కార్మికులు, దేశానికి రెండు కళ్ళవంటివాళ్ళు.

"ప్రభుత్వం ఒకదాని తర్వాత ఒకటిగా మరికొన్ని ప్రాజెక్టులను నిర్మిస్తుంది. సోదరసోదర ప్రాజెక్టులన్నీ కరీం నగరం, వరంగల్లు జిల్లాలు వేయబడుతున్నవి. నిజామాసాగర్ రేపోపోతే నిజామాబాదు జీవనాధారం అయిపోతుంది! ఎట్లయితే విద్యుత్తుత్పత్తికిగూడా ప్రభుత్వం కృషిచేస్తుంది.



సైకిలు భాగాలు వొకరకం తయారీకంటె యింకోరకం ఎక్కువకాలం ఎందుకు మన్నుతాయి?

సైకిలు భాగాలు నిరంతరం రాపిడివలన అరిగిపోతాయి, అవి యెంత అచ్చితముగా చేయబడితే అంత మన్నికగా పనిచేయును అంత యెక్కువకాలముండును. బ్రాంటన్ సైకిలు భాగాలు యెక్కువకాలం మన్నుటకు కారణం అవి విశిష్టమైన ప్రమాణము. దార్ఢ్యము కల్గియుండునటుల శాస్త్ర అచ్చితమైన పద్ధతిని తయారగుటయే — ఏబదియేండ్లకు పైగా సైకిలు భాగాల తయారులోను గడించిన అనుభవమే నేటి యీ సుచిశిత ప్రమాణములకు పునాది. అనేక ప్రత్యేకమైన పద్ధతిని వేడిచేయబడి దృఢము చేయబడినవి. అరిగిపోతుండుటకై వానికి కావర్-ఎకెర్-క్రోమియమ్ పూత పూయబడినది.

బ్రాంటన్ సైకిలు భాగాలు యిప్పుడు బ్రాంటన్ ఫిట్టింగ్స్ లిమిటెడ్ బర్మింగ్‌హామ్ వారి సహకారంతో ఇండియాలో టి. ఐ. సైకిల్స్ వారి ఫ్యాక్టరీలో తయారగుచున్నవి.

మీ సైకిలు మీ అస్తి — అది యింకా యెక్కువ సంవత్సరాలు మీ సేవ చేయాలంటే బ్రాంటన్ సైకిలు భాగాల నుపయోగించండి.

బ్రాంటన్
సైకిల్ భాగాలు

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా మద్రాసు

IWT/TIC 8 2010



బిన్నీవారు తయారుచేసిన
కొత్త బట్టలతో సంక్రాంతి
చేసుకోండి

మీకు మీ కుటుంబానికి కూడా సంక్రాంతికి బిన్నీ బట్టలు కొనుక్కోండి.—పిల్లలకు ముద్దులొలికే రంగురంగుల బట్ట శ్రేష్ఠమైన నూలు షర్టింగులు, డ్రీల్లులు, టస్సారులు మరియు సూటింగులు, అందమైన అసలు శిల్కు చీరలు మరియు షర్టింగులు. బిన్నీబట్టలు ఎంత అందమైనవో అంత మన్నేవి కూడా - ఏళ్ళ తరబడి మన స్త్రీత్వగా ధరించవచ్చు.

చేనేత బట్టకు బిన్నీవారి రంగు దిగక చాలా కాలం మన్నే అందమైన బిన్ టెక్స్ బట్టలు ఒకసారి చూడండి — చీరలు, గళ్ళ షర్టింగులు, దోవతులు వగైరా.

BINNY'S FABRICS
BINNY & CO. MADRAS LTD

మీకు కావలసిన బిన్నీ బట్టలు మరియు బిన్ టెక్స్ చేనేత బట్టలు కంట్రోలు వరంతు మా అనుమతి పొందిన ఈ సైను బోర్డును ప్రదర్శించే బిన్నీ వ్యాపారస్తులవద్ద కొనండి.

ది బర్మింగ్‌హామ్ & వర్సాటిల్ కంపెనీ లిమిటెడ్. ది బెంగుళూరు వూలెన్, కాటన్ & సిల్కు మిల్స్ కంపెనీ లిమిటెడ్. బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి శాఖలు

JWT-BY-2125.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S Sambhu Prasad Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.